teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 422 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 3 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకుమాత్రమే నేరగాళ్లకు కాదు



**ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం ప్రభుత్వం బాధ్యత**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం**

హైదరాబాద్, జులై 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరగాళ్లకు కాదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్

మిగతా 2 లో



## టీజీఎస్ఆర్టీసీలో 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

**ఆర్టీసీ పంపిన అన్ని ప్రతిపాదనల పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్**

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**

హైదరాబాద్, జులై 02 (తీన్మార్ న్యూస్): ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ

మిగతా 2 లో

## హీనంగా అవమానపరిచిన సంఘటనపై యంత్రాంగం సీరియస్

**తీన్మార్ దినపత్రిక శీర్షికకు స్పందించిన అధికారులు.. ఏసీపీకి ఫిర్యాదు**

**స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**

**ఎంక్వయిరీ ప్రారంభించిన పరకాల సీఐ**

**ఇరు వైపులా దర్యాప్తు చేయాలని కోరిన బాధితుడు**



అరకొర వసతులతో.. అందినకాడికి దోపిడీ
బిల్లులో కన్సీజన్ కోరితే.. బిచ్చం ఏశాననుకుంటానన్న డాక్టర్
ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
అత్యవసర పరిస్థితుల్లో పట్టనంటూ పేషంట్ తో బ్లాక్ మెయిల్
మొత్తం డబ్బులు కడితేనే ట్రీట్మెంట్ చేస్తామంటూ బెదిరింపులు
వైద్య వృత్తికే మచ్చతెచ్చే "మహిళా డాక్టర్" మాటలు
చిటికెలతో భయభ్రాంతులకు
తీన్మార్



పరకాల, జూలై 02 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలోని ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లోని డాక్టర్. రాహుల్య రెడ్డి మరియు అక్కడి సిబ్బంది పేషంట్ మరియు వారి భర్త పై విరుచుకుపడుతూ అవమానించారని, అత్యవసర పరిస్థితిలో నిన్ను పట్టను అంటూ బ్లాక్ మెయిల్ తో, చిటికెలు వేస్తూ హీనంగా వ్యవహారిస్తూ మానసిక భయభ్రాంతులకు గురిచేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ విన్నవించగా మంగళవారం తీన్మార్ దినపత్రికలో "అరకొర వసతులతో అందినకాడికి దోపిడీ".. "బిల్లులో కన్సీజన్ కోరితే బిచ్చం వేశాననుకుంటానన్న

మిగతా 2 లో

**స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**

**నోటీసులు జారీ చేస్తాం.. జిల్లా కలెక్టర్ కు కాపీ అందజేస్తాం**



మంగళవారం ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘటనపై ప్రచురణకు హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి స్పందించి చర్యలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందివ్వడం జరిగింది. ఇట్టి విషయం పై నోటీసులు జారీ చేసి, జిల్లా కలెక్టర్ కి కూడా సమాచారాన్ని నోటీసుల నకలు కాపీని అందజేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తీన్మార్ ప్రతినిధితో మంగళవారం తెలియచేయడం జరిగింది. కాగా ఈ ఘటనపై పూర్తి స్థాయిలో అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకోబోతున్నారో అతి త్వరలో తెలిసిపోతుంది.





# త్వరలోనే జాబ్ కేలండర్

**విడుదల చేయనున్న సర్కార్**

**నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో రంగంలోకి సీఎం**

**వాస్తవాలు దాస్తున్నారంటూ పార్టీ నేతలపై, అధికారులపై ఫైర్**

**పలువురు నిరుద్యోగులతో గాంధీభవన్ లో చర్చలు**

**నాలుగు డిమాండ్లను కమిటీ ముందుంచిన నిరుద్యోగులు**

తెలంగాణ బ్యూరో, జూలై 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు పూరైయి ఏడో నెల జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు పైన చెప్పిన విధంగా ఒకటి కూడా అమలు చేయలేదు. దీంతో తెలంగాణలోని నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నారు. నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. తనకు వాస్తవాలు చెప్పకుండా

మిగతా 2 లో





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇండ్లపై అధ్యయనం

**అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపించాలని డిప్యూటి సీఎం ఆదేశాలు**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇతర రాష్ట్రాల్లో పేదలకు అక్కడి ప్రభుత్వాలు నిర్మిస్తున్న ఇండ్లపై అధ్యయనం చేయించాలని సర్కారు నిర్ణయించింది. ముఖ్యంగా ఇండ్ల నమూనాలు, లబ్ధిదారుల అర్హతలు, ఎంపిక విధానం తదితర అంశాలు తెలుసుకోవాలని భావిస్తున్నది. ఈ మేరకు అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హౌజింగ్ శాఖను ఆదేశించారు.**

తెలంగాణ బ్యూరో, జులై 02 (తీన్మార్ న్యూస్): పూర్తి స్థాయిలో అధ్యయనం చేయించి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సెక్రటేరియెట్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖల అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి సమీక్షించారు. తమిళనాడు

మిగతా 2 లో

## సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ ఒకేచోటుకి

**ఈ అకాడమిక్ ఇయర్‌లో స్టార్ట్ చేసేందుకు సర్కారు కసరత్తు**

**పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర ఎంపిక**

**దశల వారీగా అన్ని నియోజకవర్గాల్లో ల్యాండ్ రెడీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు**





తెలంగాణ బ్యూరో, జులై 02 (తీన్మార్ న్యూస్): ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది రాష్ట్రంలోని 25 చోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేస్తోంది. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో

మిగతా 2 లో

## ఈ నెల 4న తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు నిర్ణయం

**ఇప్పటికే గవర్నర్ తో సీఎం రేవంత్ ఈ మేరకు చర్చలు**

**మంత్రివర్గ ఖాళీల భర్తీతో పాటుగా శాఖల మార్పుపై కసరత్తు**



.. వివరాలు 2లో

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ ఫైర్


**లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 3వఅతిపెద్ద పరాజయం అని ఎద్దేవా**



.. వివరాలు 2లో

## తెలంగాణ ముఖ్యమంత్రికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ

**తెలంగాణ సీఎంగా చేపట్టిన విశేషమైన పనికి అభినందనలు**



తెలంగాణ బ్యూరో, జులై 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. జూలై 6న భేటీ కానున్నట్లు లేఖలో ప్రతిపాదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు చేపట్టిన విశేషమైన పనికి నా హృదయపూర్వక అభినందనలు. మీ అంకితభావం, నాయకత్వం తెలంగాణ ప్రగతికి, అభివృద్ధికి గణనీయంగా తోడ్పడ్డాయి. తెలుగు మాట్లాడే రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండింటికీ సుస్థిరమైన పురోగతి, శ్రేయస్సును నిర్ధారించడానికి సన్నిహిత సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన

మిగతా 2 లో





## ములుగు జిల్లా పేరు మార్పుకు నేడు ప్రత్యేక గ్రామ సభలు

**లిఖిత పూర్వకంగా అభిప్రాయాలను స్వీకరణకు అవకాశం**

ములుగు, జులై 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజా సంక్షేమంతో పాటు పలు జిల్లాల స్థితిగతులపై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ఇందులో భాగంగానే తాజాగా రాష్ట్రంలోని ములుగు జిల్లా పేరును మార్చడానికి

మిగతా 2 లో



## అర్వింద్ కేజ్రీవాల్ కేసులో సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ

న్యూ ఢిల్లీ, జులై 02 (తీన్మార్ న్యూస్): అర్వింద్ కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ హైకోర్టు సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ పై ఈ నోటీసులు

మిగతా 2 లో

## ఆమరణ నిరాహార దీక్ష విరమించిన ఓయూ విద్యార్థి

**ఆరోగ్యం సరిగా లేదన్న మోతిలాల్ నాయక్**



.. వివరాలు 2లో

# త్వరలోనే జాబ్ కేలండర్

మొదటి పేజీ తరువాయి

ఎందుకు దాస్తున్నారంటూ పార్టీ నేతలపై, అధికారులపై ఫైర్ అయినట్టు తెలుస్తోంది. ఆరుగురు సభ్యులతో ఏర్పాటైన కమిటీ సోమవారం గాంధీ ఆస్పత్రిలో నిరవధిక దీక్ష చేస్తున్న మోతీలాల్ తో పాటు నిరుద్యోగులతో మాట్లాడింది. మంగళవారం ఉదయం పలువురు నిరుద్యోగులను గాంధీభవన్ కు పిలిపించుకొని చర్చించింది. ఈ సందర్భంగా వాళ్లు ప్రధానంగా నాలుగు డిమాండ్లను కమిటీ ముందుంచారు. వాటిని నోట్ చేసుకున్న కమిటీ సాయంత్రం ముఖ్యమంత్రితో భేటీ అనంతరం నాలుగు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మీటింగ్ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జాబ్ జాబ్ కేలండర్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. ఏటా నోటిఫికేషన్‌లతో కూడిన ఉద్యోగ క్యాలెండర్ వెలువరించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రధానంగా ఈ ఏడాదికి సంబంధించి రెండు వారాల్లో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని నిర్ణయించింది. ఉద్యోగ క్యాలెండర్ విడుదలపై నిర్ణయం తీసుకొన్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టీజీపీఎస్సీ భర్తీ చేసే గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాలతో పాటు గురుకులాలు, పోలీసు, వైద్య నియామక బోర్డుల నోటిఫికేషన్లు, ఇతర విభాగాల పోస్టులన్నింటినీ ఇందులో పొందుపరచనుంది.



## హీనంగా అవమానపరిచిన సంఘటనపై యంత్రాంగం సీరియస్

మొదటి పేజీ తరువాయి

డాక్టర్" శీర్షికతో ప్రచురణ కాగా సంబంధిత శాఖ జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నుండి ఘటనపై స్పందన లభించింది.

ఈ ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎదురైన ఈ ఆత్మగౌరవ, అవమాన సంఘటన పట్ల తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ మంగళవారం పరకాల ఏసీపీకి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని, వారి పట్ల జరిగే ఇలాంటి అవమానాల పట్ల తీవ్రంగా వ్యతిరేకించాలని పిర్యాదు చేస్తూ కోరినట్లు మారపెల్లి క్రాంతికుమార్ తెలియచేశారు. కాగా మారపెల్లి క్రాంతికుమార్ పిర్యాదుకు స్పందించిన పరకాల ఏసీపీ తక్షణమే పరకాల సీఐకి ఎంక్వయిరీ నిమిత్తం ఆదేశాలు జారీ చేయగా మంగళవారం సాయంత్రం ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎంక్వయిరీ చేసినట్లు సమాచారం. కాగా బాధితుడు నన్ను గాని, పేషంట్ ఐన నా భార్యను గాని ఏ వివరాలు అడగలేదని, మేము పేద దళితులం, హాస్పిటల్ వారు సంపన్నులు, వారు వారి బలాన్ని చూపే అవకాశం ఉంది అంతే కాదు ఇప్పటికే వారు వారి ఆర్థిక, పరపతి పరమైన బలాన్ని చూపించడం మెదలు పెట్టారని మంగళవారం రోజు సంఘటనల ద్వారా అర్థమవుతోందని పిర్యాదుదారుడు క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంలో ఎంక్వయిరీ అధికారి న్యాయం వైపు మాత్రమే నిలబడాలని, ఇరు వైపులా దర్యాప్తు చేయాలని కోరారు.

## తెలంగాణ ముఖ్యమంత్రికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ

మొదటి పేజీ తరువాయి

బాధ్యత మనపై ఉంది. సహకార అభివృద్ధికి మా భాగస్వామ్య నిబద్ధత వృద్ధి, శ్రేయస్సుకు మా పరస్పర లక్ష్యాలను సాధించడంలో కీలకమైనదన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 10 ఏళ్లు పూర్తయ్యాయి. పునర్వ్యవస్థీకరణ చట్టం నుండి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అనేక చర్చలు జరిగాయి, ఇది మన రాష్ట్రాల సంక్షేమం, పురోగతికి గణనీయమైన ప్రభావాలను కలిగి ఉంది. తామిద్దరం ఈ సమస్యలను చాలా శ్రద్ధతో పరిష్కరించుకోవడంతో సామరస్యంగా పరిష్కరించుకోవడం అత్యవసరం అని తెలిపారు. తాము జూలై 6న తెలంగాణలో కలుద్దామని ప్రతిపాదించారు. దీంతో శనివారం మధ్యాహ్నం తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కానున్నారు.

## ఈ నెల 4న తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జూలై 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరరైంది. ఈ నెల 4న తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు నిర్ణయించారు. ఇప్పటికే గవర్నర్ తో సీఎం రేవంత్ ఈ మేరకు చర్చలు చేసారు. మంత్రివర్గంలో ఖాళీల భర్తీతో పాటుగా శాఖల మార్పు పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. బుధవారం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లనున్నారు. మంత్రివర్గ తుది జాబితా పైన హైకమాండ్ ఆమోదం తీసుకోనున్నారు. మంత్రివర్గంలో తీసుకొనే వారి పేర్లు దాదాపు ఖరారయ్యాయి. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఖాయమైంది. ఢిల్లీలో వరుసగా అయిదు రోజులు పార్టీ నాయకత్వంతో చర్చల తరువాత కూర్పు కొలిక్కి వచ్చింది. ఈ నెల 4న మంత్రివర్గ విస్తరణ పైన గవర్నర్ కు సీఎం రేవంత్ సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరుగురికి అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇవ్వటంతో పాటుగా ప్రస్తుతం ఉన్న వారి శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. మహిళకు హెూం మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద ఉన్న హెూం శాఖ సీతక్కకు కేటాయించటం దాదాపు ఖాయమైంది. ఇక కేబినెట్‌లోకి దానం నాగేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తీసుకుంటున్నారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లా నుంచి ఒకరికి కేబినెట్‌లో స్థానం దక్కుతుంది. సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి పేరు ప్రచారంలో ఉంది. ఇక వాకాటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం ఖాయమైందని తెలుస్తోంది. ఈ పేర్ల పైన రేపు రేవంత్ ఢిల్లీ పర్యటనలో అధికారికంగా ఫైనల్ కానున్నాయి. అదిలాబాద్ నుంచి వివేక్, ప్రేమ్ సాగర్ రావులో ఒకరికి మంత్రి పదవి దక్కనుంది. ఆరు స్థానాలు ఖాళీ ఉండగా నాలుగు భర్తీ చేసి రెండు స్థానాలు ఖాళీగా ఉంచుతారని తెలుస్తోంది. మైనార్టీ, ఎస్టీల కోసం మరో బెర్తు ఖాళీగా ఉంచనున్నట్లు సమాచారం. ఈ సాయంత్రం లేదా బుధవారం ఉదయం సీఎం రేవంత్, భట్టి ఢిల్లీ వెళ్లనున్నారు. పార్టీ హైకమాండ్ తో చర్చల తరువాత కొత్త మంత్రివర్గం అదే విధంగా టీపీసీసీకి నూతన అధ్యక్షుడి ఎంపిక పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. బీసీ వర్గానికి టీపీసీసీ చీఫ్ పదవి దక్కనుంది. దీంతో మంత్రి పదవి ఆశావాహుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.

## ఆమరణ నిరాహార దీక్ష విరమించిన ఓయూ విద్యార్థి

హైదరాబాద్, జూలై 02 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గాంధీ ఆస్పత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ఓయూ విద్యార్థి మోతిలాల్ నాయక్ ఆమరణ నిరాహార దీక్ష విరమించారు. మీడియా ముందు కొబ్బరి నీళ్లు తాగి దీక్షను విరమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యుగుల డిమాండ్ల కోసం గత తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నామని తెలిపారు. మా తొమ్మిది రోజుల దీక్షలో ఒక్క ఉద్యోగం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న పానియాలు లేకుండా ఆమరణ దీక్ష చేస్తున్నానని తెలిపారు. దీని వల్ల నా ఆరోగ్యం సరిగా లేదన్నారు. క్రియాటిన్ లేవల్స్ పెరిగి కిడ్నీ, లివర్లు పాడయ్యే పరిస్థితికి వచ్చిందన్నారు. ఇతర రాష్ట్రాల పెత్తనం పోయిన మన బతుకు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 25 నుంచి 35 సంవత్సరాల వయసు యువత ఉద్యోగాల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే%ొ% తమ డిమాండ్లు పరిష్కరిస్తాం అన్నారన్నారు. గ్రూపు1 ను 1:100 చేయాలన్నారు. గ్రూపు 2,గ్రూపు 3 ఉద్యోగాలు పెంచాలని, డీఎస్సీ పోస్ట్ పోన్ చేసి మెగా డీఎస్సీ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రేపటి నుంచి ఉద్యోగాల కోసం తీవ్ర పోరాటం చేస్తామన్నారు. 50,000 ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని తెలిపారు. జీవో లను రిలీజ్ చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చారించారు. నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.

## అర్వింద్ కేజ్రీవాల్ కేసులో సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ

మొదటి పేజీ తరువాయి

ఇచ్చింది. మంగళవారం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ చేపట్టిన జస్టిస్ మీనా బన్సల్ కృష్ణ ధర్మాసనం ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆ తర్వాత రెండు రోజుల్లో రిజయిండర్ దాఖలుచేయాలని సీబీఐని ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 17, 2024కు వాయిదా వేసింది.

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ ఫైర్



న్యూ ఢిల్లీ, జులై 02 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ ఫైర్ అయ్యారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా మంగళవారం లోక్ సభలో మోడీ మాట్లాడుతూ 2024 లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి మూడో అతిపెద్ద పరాజయం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మళ్లీ ప్రతిపక్షంలోనే కూర్చొవాలని ప్రజలు తీర్పు ఇచ్చారని, మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ 100 సీట్లలోపే పరిమితమైందని సెటైర్ వేశారు. ప్రజల నిర్ణయంపై ఆత్మ పరిశీలన చేసుకోకుండా కాంగ్రెస్ నేతలు ఇంకా చిన్నపిల్లలానే ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఎన్డీఏను ఓడించామని భావిస్తున్నారు. 99 మార్కులు వచ్చాయని ఓ బాలుడు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) సంతోపడుతున్నాడు. కానీ వచ్చింది 100కు 99 మార్కులు కాదని 543కు 99 మార్కులు వచ్చాయని ఎద్దేశా చేశారు. 13 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయని అన్నారు. సున్నా సీట్లు వచ్చినా కాంగ్రెస్ వాళ్లు హీరోల్లా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. పరాజయాల్లో కాంగ్రెస్ పార్టీ రికార్డ్ సృష్టించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేరుగా పోటీ పడ్డ స్థానాల్లో కాంగ్రెస్ స్ట్రైయిక్ రేట్ కేవలం 26 పర్సంటేనని అన్నారు. గుజరాత్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. ఈ మూడు రాష్ట్రాల్లో ఆ పార్టీ గెలిచింది కేవలం రెండు స్థానాలేనని గుర్తు చేశారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో ఈ సారి బీజేపీ ప్రజల ప్రేమను పొందిందని, ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేసిందని పేర్కొన్నారు. కర్నాటక, యూపీ, తమిళనాడు, రాజస్థాన్‌లోనూ బీజేపీ ఓటు శాతం పెరిగిందని చెప్పారు. కాగా, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 ఎంపీ సీట్లు గెలిచిన విషయం తెలిసిందే.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇండ్లపై అధ్యయనం



మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని చెన్నై, కర్నాటకలోని బెంగళూరు, మహారాష్ట్రలోని ముంబై నగరాలకు హౌజింగ్ శాఖ అధికారులు వెళ్లి అక్కడి ఇండ్ల నిర్మాణంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈసారి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్ల చొప్పున నిర్మించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు. ఇండ్ల నిర్మాణ సమయంలో కచ్చితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు భట్టి సూచించారు.

ఓఆర్ఆర్, ట్రిపుల్ఆర్ చుట్టూ ఇండ్ల నిర్మాణం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం శర వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఓఆర్ఆర్, ట్రిపుల్ఆర్ చుట్టూ ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలని భట్టి సూచించారు. ఇందుకోసం రెవెన్యూ శాఖ నుంచి భూమిని సేకరించుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ఇండ్లు, ఇంకా పూర్తి కావాల్సిన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో గత ప్రభుత్వం లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని 69 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసి 65 వేల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అధికారులు వివరించారు. మిగతా ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అలాగే, ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి భట్టి ఆరా తీశారు. డిజిటల్ భూ సర్వే చేయడానికి నిధులు ఇవ్వాలని డిప్యూటీ సీఎంను అధికారులు కోరారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ ఒకేచోటుకి

మొదటి పేజీ తరువాయి

క్యాంపస్ లు ఏర్పాటు చేయనున్నారు. వీటిని ఈ అకాడమిక్ ఇయర్‌నుంచే ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నది. అనంతరం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నది. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తే విద్యార్థుల ప్రతిభా పాటవాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంకల్పించింది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని భావిస్తోంది.

**పైలట్ ప్రాజెక్టుగా 2 నియోజకవర్గాలు ఎంపిక**

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ల ఏర్పాటుకు ఇప్పటికే పైలట్ ప్రాజెక్టులుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొండంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ రెండు ప్రాంతాలను బీసీ వెల్ఫేర్ అధికారులు పరిశీలించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు వేర్వేరు ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. దీంతో అధికారుల పర్యవేక్షణకు ఇబ్బందులు ఎదు-రువుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది.

**ఈ ఏడాది 25 క్యాంపస్‌లు**

ఈ అకాడమిక్ ఇయర్ లో రాష్ట్రవ్యాప్తంగా 25 చోట్ల ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఇందులో కొడంగల్, మధిరతోపాటు మరో 8 నియోజకవర్గాల్లో ల్యాండ్ అందుబాటులో ఉందని అధికారులు చెబుతున్నారు. మిగతా నియోజకవర్గాల్లో ల్యాండ్ గుర్తించాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. ఇపుడున్న గురుకులాల దగ్గర ప్రభుత్వ భూములు ఉన్నాయా? లేదా? ఇతర చోట్ల ఉన్నాయా? అన్న వివరాలు అందించాలని ఆదేశించింది. ఈ నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో వీటి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించనుంది.

**ఎక్కువ శాతం అద్దె భవనాల్లోనే గురుకులాలు**

రాష్ట్రంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ గురుకులాల క్యాంపస్ లు ఎక్కువ శాతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 700 స్కూళ్లు, కాలేజీలు, హాస్టల్స్ ఉండగా 313 అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాల నిర్మాణానికి రూ.1,500 కోట్లను ఇటీవల ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో ప్రభుత్వం కేటాయించింది. అయితే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించటంతో ఈ నెలలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో వీటిపై సర్కారు క్లారిటీ ఇవ్వనున్నది. త్వరలో నమూనాలు ఫైనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ శాంతికుమారి రివ్యూ చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ ల నిర్మాణానికి ఆర్కిటెక్చర్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యా బోధనకు వీలుగా తరగతి గదులతోపాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా అధునాతన భవనాలు నిర్మించాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నేషనల్‌స్కూల్స్‌కు దీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు.

## టీజీఎస్ఆర్టీసీలో 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

మొదటి పేజీ తరువాయి

శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు టీజీఎస్ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు.

ఈ కొత్త రక్తంతో రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా బలోపేతం చేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

## ములుగు జిల్లా పేరు మార్పుకు నేడు ప్రత్యేక గ్రామ సభలు

మొదటి పేజీ తరువాయి

రెడీ అయ్యారు. ములుగు జిల్లా పేరును సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు సర్కార్ నుంచి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నేషనల్ వైడ్ గా గుర్తింపు తెచ్చుకుంది. గిరిజనుల ఆరాధ్య దేవతగా పూజించబడుతున్న సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం తరలి వస్తుంటారు. ప్రతి రెండేళ్లకొకసారి కన్నుల పండగగా సమ్మక్క సారలమ్మ నడుస్తుంది. ఈ జాతరను తెలంగాణ కుంభమేళాగా పిలుస్తుంటారు. అందుకే ములుగు జిల్లాకు సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చేందుకు అధికారులు రెడీ అయ్యారు. అయితే ఈ పేరు మార్పునకు అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు జిల్లా వ్యాప్తంగా జులై 3న ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించబోతున్నారట. ఈ గ్రామసభల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని ప్రభుత్వ అధికారులు తెలిపారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం ప్రకటిస్తుంది. కాగా.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణాలో 10 జిల్లాలు మాత్రమే ఉండగా వాటిని 33కు పెంచారు. ఆ తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు జిల్లాల పేర్లు కూడా మార్చింది. ప్రముఖ వ్యక్తులు, చారిత్రిక నేపథ్యం ఆధారంగా కొత్త పేర్లు పెట్టారు. ఈ క్రమంలోనే తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ములుగు జిల్లా పేరు మార్పుకు స్వీకారం చుట్టింది.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరగాళ్లకు కాదు



మొదటి పేజీ తరువాయి

వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించాం అని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్థవంతంగా పని చేస్తోంది. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## హుస్సేన్ సాగర్‌లో హైదరాబాద్ సెయిలింగ్ వీక్ పోటీలు

### అంగరంగ వైభవంగా పోటీల ప్రారంభం





హైదరాబాద్, జులై 02 (తీన్మార్ న్యూస్): హుస్సేన్ సాగర్‌లో హైదరాబాద్ సెయిలింగ్ వీక్ పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు హుస్సేన్ సాగర్‌లో సందడి వాతావరణం నెలకొననుంది. ఇప్పటికే నీటి అలలపై తెరచాప పడవలతో క్రీడాకారులు ఔరా అనిపిస్తున్నారు. ఏడో తేదీ వరకు సందర్శకులకు ఈ పోటీలు కనువిందు చేయనున్నాయి. ఈ మెగా ఈవెంట్‌ను ఈఎమ్ఈ సెయిలింగ్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ జె.ఎస్.సిధాన ప్రారంభించారు. ఆప్టిమిస్ట్, లేసర్, ఒమెగా, పికో, లేసర్ స్టాండర్డ్ వంటి ఐదు రకాల ఒలంపిక్ కెటగిరీల్లో పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన 100మందికి పైగా క్రీడాకారులు బరిలోకి దిగారు. ఈ సెయిలింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్లేయర్లు ఒలంపిక్స్‌కు వెళ్లే అవకాశం ఉండడంతో పెద్దఎత్తున క్రీడాకారులు పోటీ పడుతున్నారు. హైదరాబాద్ నడిబొట్టున హుస్సేన్ సాగర్ లో వందలాది పడవలు తెరచాపలతో కనువిందు చేస్తుండడంతో పోటీలు చూసేందుకు జనం బారులు తీరుతున్నారు.

## టిక్కెట్ ధరలలో నిర్మాతలు ప్రభుత్వ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి

### కొత్త నిబంధనలను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జులై 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో టిక్కెట్ ధరల పెంపును నిర్ధారించడానికి సినిమా నిర్మాతలు ఇప్పుడు నిర్దిష్ట ప్రభుత్వ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి. వినోద పరిశ్రమ ద్వారా సామాజిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కొత్త నిబంధనలను ప్రకటించారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, ఒక సినిమా టిక్కెట్ ధరను పెంచాలని కోరితే దాని ప్రధాన నటుడు తప్పనిసరిగా రెండు పబ్లిక్ అవేర్‌నెస్ వీడియోలలో నటించాలి. ఒకటి సైబర్ క్రైమ్ మరియు మరొకటి యాంటీ నార్కోటిక్స్. ఈ వీడియోలను ధర పెంపు అభ్యర్థనతో సమర్పించాలి మరియు థియేటర్‌లలో సినిమా ప్రీమియర్‌కి ముందు ప్లే చేయాలి. ఇలా చేస్తేనే టికెట్ ధర పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలుపుతుంది. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వినూత్న విధానం నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు అందుకుంది. అదనంగా, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో చురుకుగా పాల్గొన్నందుకు టాలీవుడ్ స్టార్ మెగాస్టార్ చిరంజీవికి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వరద నీటిపై అధికారులు సమాచారం అందించాలి

**అధికారులు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలి**

**గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**




కన్నాయిగూడెం, జూలై 02 (తీన్మార్ న్యూస్): అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కన్నాయిగూడెం ఎం.పి. డి. ఓ. కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మొక్కను నాటి నీళ్ళు పోశారు. అనంతరం మండల విద్య వనరుల కేంద్రం లో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ లో పెద్ద ఎత్తున మొక్కలను నాటి" వన మహోత్సవం" కార్యక్రమం విజయవంతం చెయ్యాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ అన్నారం బ్యారేజీలలో గోదావరి నది వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారలమ్మ ( తుపాకులగూడెం బ్యారేజ్) పై ఉంటుంది. కాబట్టి స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి నది వరద నీటిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ హాని లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. వర్షాకాలంలో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి వరద ప్రవాహంలో నుంచి వాగులు దాటే ప్రయత్నం చేస్తూ ఉంటారని ఇలాంటి ప్రయత్నాలు ఎవరు చేయకుండా వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వర్షంలో వాగులు చెరువులు కుంటలు మత్తడి పారుతుంటే సోషల్ మీడియాలో రీల్స్ పెట్టాలని ఉద్దేశంతో చాలామంది అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారని ఆ సమయంలోనే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది, కాబట్టి అలా ఎవరు చేయకూడదని యువతకు సూచించారు.

వరదలు సంభవిస్తే వెంటనే లోతట్టు ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్ కు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించుటకు ఇప్పటికే వైద్య అధికారులకు ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారు, ఎంతమందికి పౌష్టిక ఆహారం అందిస్తున్నారు అనే వివరాలు నమోదు చేసుకోవాలని అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు త్వరలోనే ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కన్నాయిగూడెం మండలానికి కేటాయించిన బ్యాంక్ ప్రస్తుతం ఏటూర్ నాగారంలో ఉందని ఆ బ్యాంక్ కన్నాయిగూడెం మండలంలో ఏర్పాటు చేస్తే, ఇక్కడ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు తెలుపగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బ్యాంక్ కోసం అనుకూలమైన భవనాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ తుపాకుల గూడెం బ్యారేజ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారేజ్ కు 59 గేట్లు ఉన్నవని, కేపాసిటి 6.94 టి ఎంసి, ప్రస్తుతం 32 గేట్లు ఒపెన్ చేయనైనదని 0.76 టి ఎం సి వాటర్ ఫ్లో అవుతుందని ఇర్రిగేషన్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముప్పన పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పర్శిలించారు. అనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలకు ఏకరూప దుస్తులు అదాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. పి పి సమ్మక్క, వై ఎస్ ఎం పి పి భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, తహసిల్దార్ సలీం, ఎం పి డి ఓ అనిత, ఇంజనీరింగ్ అధికారులు, ఎం పి ఓ, ఎం ఈ ఓ, సిడి పి ఓ, ఏ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగీతానికి స్పందించే పసి హృదయాలు

సప్తస్వరాల్లో భాష భావోద్వేగముంది. మనోభావాలను ప్రేరేపించి, శాంతపరిచే శక్తిగల సంగీత గుణముంది. ఆనందం, ఉత్తేజం కలిగించే స్వభావముంది. శిశువు పుట్టినప్పుడు, వారికి స్పష్టమైన దృష్టిని పొందడానికి కొంత సమయం పడుతుంది. కానీ వినికిడి అభివృద్ధి చెందడానికి ప్రారంభ ఇంద్రియాలలో ఒకటి. వాస్తవానికి తల్లి కడుపులో ఉన్నప్పుడే శబ్దాలను వినగలుగుతారు. చిటికె వేసినప్పుడు, చెంచా కొట్టినప్పుడు, పాత్రను లాగుతున్నప్పుడు వచ్చే శబ్దాలకు స్పందిస్తుంటారు. శిశువుల తొలి ఉద్దీపనలలో సంగీతం ఒకటి. అందుకే లాలిపాటలతో మైమరచిపోతారు. రకరకాల సున్నితమైన మృదువైన శబ్దాలు శిశువు ఇంద్రియ గ్రహణశక్తిని పెంపొందించడానికి దోహదపడుతాయి. స్వరాగాలు, గేయాలను శిశువుల ముందు ఆలపించినప్పుడు వారు భాషను మెరుగ్గా నేర్చుకోగలుగుతారని పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి. శిశువులు ఎదుగుతున్న కొద్దీ సంతోషకరమైన సంగీతం విని ఆనందాయక చిత్రాలను, విషాద సంగీతం విని తదనుగుణమైన చిత్రాలను గీసే శక్తిని సంతరించుకుంటారని అధ్యయనాలు తేల్చాయి. చిన్నపిల్లలకు తల్లిపాడే జోల పాటలు, ముద్దుముద్దు మాటలకు చక్కగా స్పందిస్తారనే అంశం నిరూపణ అయింది. గర్భందాల్చిన 28వ వారానికి తల్లి తనకు ఇష్టమైన సంగీతం వింటూ ఉంటే, గర్భస్థ పిండం హృదయ లయ పెరిగిందని పరిశోధనలు ధ్రువపరిచాయి. తొలి ఏడాదిలో చిన్నారులు ఉచ్చారణకు సంబంధించిన సమాచారం కన్నా లయతో ముడిపడ్డ ప్రక్రియ ద్వారా మెరుగ్గా ఔపోసనపడుతారు. శిశువు అభివృద్ధికి కొన్ని రకాల సంగీత స్వరాలు దోహదపడుతాయి. మానసిక శ్రేయస్సు, మేధో వికాసానికి సంగీతం కీలకంగా మారింది. మెదడు అభివృద్ధి, అభ్యాసాన్ని సులభతరం చేస్తుంది. శిశువు చెవులు, కళ్ళు గర్భం దాల్చిన రెండవ నెలల నుంచి అభవృద్ధి చెందడం ప్రారంభమవుతుంది. వేగవంతమైన కణ నిర్మాణం జరిగే కాలం, కణాలు వివిధ ముఖ అవయవాలలో తమను తాము సమూహపరచుకోవడం మొదలవుతుంది. తొమ్మిదవ వారంలో పిండం మెడ వెంట చిన్న మొగ్గవంటి ఇండెంటేషన్లు ఏర్పడుతాయి. ఇవి శిశువు చెవులు, కర్ణభేరి తదితరమైన భాగాలు వేగంగా అభివృద్ధి చెందుతుంటాయి. 18వ వారం వచ్చేనాటికి శబ్దాలను వినగలుగుతారు. 27వ వారంలోగా వినికిడి సామర్థ్యం మెరుగుపడుతుంది. 2526 వారాల మధ్య బయటి శబ్దానికి ప్రతిస్పందిస్తుంది. సాధారణంగా గర్భంలోని శిశువుకు మొదటి శబ్దాలు తల్లి శరీరం నుంచి సృష్టించబడుతాయి. తల్లి గుండె చప్పుడు, కడుపులో ఆహారాన్ని జీర్ణం చేయడం, ఊపిరితిత్తులు గాలితో నిండిపోవడం%ా% ఈ స్వర కంపనాలు శిశువుకు అందుతాయి. శిశువు చర్మం, కొవ్వు పొరల కింద ఉండి, అమ్నియోటిక్ ద్రవంలోకి తొలగించబడుతుందని గుర్తించాలి. దీంతో బయటి ధ్వనులకు స్పందిస్తుంటారు. ఇటీవల కాలంలో శిశువు మెదడు అభివృద్ధికి సంగీతం దోహదపడుతుందని గుర్తించిన చాలా మంది గర్భిణులు, బయట మార్కెట్లో లభ్యమవుతున్న మ్యూజికల్ సీడీలను కొనుగోలు చేసి వింటున్నారు. శాస్త్రీయ సంగీతం మెదడు అభివృద్ధికి ప్రధానంగా దోహదకారిగా నిలుస్తుందని నిష్ణాతులు అభిప్రాయపడుతున్నారు. గర్భవతి సంతోషంగా, విశ్రాంతంగా ఉండటం వల్ల పుట్టబోయే బిడ్డకు సానుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

సంగీత ధ్వని 5060 డెసిబుల్స్‌కు మించకుండా ఉండాలని సూచించారు. తల్లి తన బొడ్డుపై చెవిప్లగ్‌లు, హెడ్‌ఫోన్‌లు ఉంచరాదని, వీటి వల్ల అమ్నియోటిక్ ద్రవం ప్రతిధ్వనిస్తుందని, బొడ్డ దగ్గరగా శబ్దాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. శిశువు చెవికి ఉత్తమ సంగీతం తల్లిస్వరమని ప్రతి గర్భిణి గుర్తించాలని స్పష్టం చేశారు. శిశువు పుట్టిన మొదటి రోజు నుంచి పెద్ద శబ్దాలను వినగలుగుతారు. మొదటి నెల చివరి నాటికి, తల్లిదండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యుల గొంతును పసిగట్టగలుగుతారు. లాలిపాటలు, సుపరిచిత శబ్దాలను వింటూ బుడిబుడి అడుగులు వేస్తుంటారు. ఆరు నుంచి ఏడాది వయస్సు వచ్చేనాటికి అభివృద్ధి పురోగతి ఆధారంగా వివిధ దిశల నుంచి వచ్చే శబ్దాలను వినగలుగుతారు. ముఖ్యంగా ఆడ గొంతుకకు బాగా స్పందిస్తారు. అందుకే వాళ్లని ఎత్తుకుని లాలిస్తున్నప్పుడు స్పందన అనూహ్యంగా ఉంటుంది. లయబద్ధమైన సంగీతం, సంభాషణల శబ్దాలు పసి పిల్లల మెదడుపై చురుగ్గా పని చేస్తాయి. దీంతో వేగంగా స్పందిస్తారని పరిశోధకులు విశ్లేషించారు. 39 మంది శిశువులను బృందాలుగా విడదీసి, నెల రోజుల పాటు ప్రయోగాత్మక అధ్యయనాలను పరిశోధకులు నిర్వహించారు. ఓ బృందానికి చెందిన శిశువులకు సంగీతం కాకుండా ఆటబొమ్మలను అందజేసి, ఆడుకుంటున్న సమయంలో వారి మెదడు స్పందనలను అంచనా వేశారు. ఈ పిల్లల్లో కాగ్నెటివ్ స్కిల్స్ (అభిజ్ఞా నైపుణ్యం) దశల వారీగా వృద్ధి చెందినట్లు తేలింది. సంగీతం, భాషలో ఓ శక్తివంతమైన లయ విన్యాసం ఉండటం వల్ల పిల్లలు సులభంగా గ్రహించగలుగుతున్నట్లు గుర్తించారు. పిల్లలు మాట్లాడే సామర్థ్యాన్ని పెంచుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. నవమాసాలు పూర్తి చేసుకుని పుట్టిన 32 మంది శిశువులపై ప్రయోగాలు జరపగా ఆనందదాయక సంగీతం విన్నప్పుడు వారు నిద్రలోకి జారుకున్నారు. విషాద సంగీతం లేదా నిశ్శబ్దం వారిపై ఎటువంటి ప్రభావం చూపలేకపోయాయి. సంగీతంలోని భావోద్వేగాలు శిశువులను ప్రభావితం చేస్తాయి. మూడవ నెల, ఆరవ నెల దాటిన గర్భస్థ పిండాలకు తల్లి మాటలను, పాటలను, సంగీతాన్ని వినే శక్తి ఉంటుంది. వారు పుట్టిన తరువాత ఆ శక్తి కొనసాగుతుందని పరిశోధనలు వివరించాయి. ఇక శిశువుల ఎదుట గేయాలను ఆలపిస్తే వారు భాషను మెరుగ్గా నేర్చుకోగలుగుతారని బ్రిటన్ శాస్త్రవేత్తల పరిశోధన తేల్చింది.

# కమ్యూనిజానికి మరణం లేదు

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



పాలకవీడు, జూలై 02తీన్మార్ న్యూస్): కమ్యూనిజం అజయమైనదని, దానికి మరణం లేదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఈ భూ ప్రపంచంలో మానవ మనుగడ ఉన్నత కాలం కమ్యూనిజం అజయంగా ఉంటుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్క జానయ్యతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, భారతదేశంలో నూరేళ్ల ఘన చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం ఎంతో గొప్ప విషయం అని నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ మహోన్నతమైన పాత్ర పోషించిందని ముఖ్యంగా భారతదేశ రాజకీయ చిత్రపటంలో నల్లగొండ జిల్లా ది ప్రత్యేక స్థానం అని చుట్టుముట్టు సూర్యపేట నట్ట నడుమ నల్లగొండ ఆవాల గోల్కొండ గోల్కొండ ఖిల్లా కింద నీ ఘోరీ కడతం కొడుకో నైజాము సర్కరోడా అంటూ బండి యాదగిరి రాసిన చారిత్రాత్మకమైన పాటలతో యువతను ఉద్యమ బాట పట్టించి నైజామోడి పైజామా ఉడిందాకా పరుగు తీయించిన ఘన చరిత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాది అని, పాలక వీడు మండలంలో పోడుభూముల కోసం, రైతాంగానికి గిట్టుబాటు ధర కోసం, రైతుల పక్షాన నిలబడి పోరాడుతుంది ఎర్రజెండా పార్టీలని, తరచూ పార్టీలు మారే కొందరు చరిత్రహీనులు కమ్యూనిస్టు పార్టీ ఎక్కడా అని ప్రశ్నిస్తున్నారని, మా వెంట వస్తే కమ్యూనిస్టు పార్టీ ఎక్కడుందో చూపిస్తామని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ ఎక్కడుందో బిఆర్ఎస్ కు మరియు బిజెపికి చూపించామని కమ్యూనిస్టులను తక్కువ అంచనా వేసినవారు కాల గర్భంలో కలిసిపోయారే తప్ప,, కమ్యూనిస్టు పార్టీని ఏమీ చేయలేకపోయారని ఆయన గుర్తు చేశారు.

# ప్రజావాణిని ప్రచార ఆర్భాట కార్యక్రమంగా మార్చొద్దు

**– దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తేనే నిజమైన సార్ధకత**

**– బిజెపి మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్**



నేరేడుచర్ల, జూలై 02(తీన్మార్ న్యూస్): జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజావాణిని ప్రచార ఆర్బాట కార్యక్రమంగా మార్చకుండా సమస్యలు పరిష్కరించే వేదికగా ఉండాలని నేరేడుచర్ల మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్ కోరారు. మంగళవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాలు అధికారులు మారినప్పుడల్లా కొత్త కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి తర్వాత వాటిని పట్టించుకోకుండా ఉండే పరిస్థితి ఉందని ఇప్పుడు పెట్టే ప్రజావాణి కూడా ప్రజలు ఎదుర్కొనే అన్ని రకాల సమస్యలను అధికారులు స్వీకరించి టైం బాండ్ ప్రకటించి పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కారించకుండా ఆర్భాట కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తే రాబోయే కాలంలో భాజపా ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో భూమి, పెన్షన్, రేషన్ కార్డ్, ఇల్లు ఇళ్ల స్థలాలు లాంటి వ్యక్తిగత సమస్యలతో పాటు రోడ్లు, కరెంటు, మురికి కాలువలు తదితర సామూహిక సమస్యలు కూడా పెద్ద ఎత్తున పేరుకుపోయాయని వీటికి ప్రభుత్వం పరిష్కారం చూపకుండా విధివిధానాలు ప్రకటించకుండా అధికారులు దరఖాస్తులు తీసుకుంటే ఏం ప్రయోజనం ఉంటదో అధికారులు చెప్పాలని అన్నారు. ప్రజావాణికి నిజమైన సార్ధకత దక్కాలంటే వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, చిలకరాజు కరుణాకర్, ఓబిసి మోర్చ అధ్యక్షులు చింతలచేర్వు సతీష్, దళిత మోర్చా అధ్యక్షులు ఉప్పేల్లి ప్రవీణ్, యువ మోర్చా అధ్యక్షులు సోమనబోయిన నవీన్, ఎస్టీ మోర్చా నాయకులు మాలోతు రాము నాయక్, మండల నాయకులు చెంచల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– రైతు భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



పెబ్బేరు, జూలై 02(తీన్మార్ న్యూస్): వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు మరణిస్తే కుటుంబం ఇబ్బందులు పడకూడదన్న సమున్నత లక్ష్యంతో భీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రైతు భీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో వారి కుటుంబీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తోందని అన్నారు. గుంట భూమి ఉన్న రైతుకు సైతం రైతు భీమా వర్తిస్తుందని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, పంటల బీమా తదితర పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రాములు, రామన్ గౌడ్, రాము, రామకృష్ణ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి







వనపర్తి ప్రతినిధి, జూలై 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. సాధారణ సర్వసభ సమావేశంలో ఎమ్మెల్యే మేఘ రెడ్డి పాల్గొని నేటితో ఎంపీపీ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి కి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. మరియు ఎంపీపీ నీ ఎంపీటీసీలను, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వపల్లి పాల చైర్మన్ గా గుంటి శ్రీశైలం



రాజాపేట, జూలై 02(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కాల్వపల్లి పాల సొసైటీ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గుంటి శ్రీశైలం ఆరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్ గా ఎన్నికైన శ్రీశైలం ను సొసైటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆరోవ సారి చైర్మన్ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సొసైటీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# కామ్రేడ్ వీసాల ముక్కంటి కి విప్లవ జోహార్లు



గరిడేపల్లి, జూలై 02(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, వెలిదండ గ్రామ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు వీసాల ముక్కంటి మంగళవారం రోజు అనారోగ్యంతో మరణించినారు. వారి భౌతికకాయంపై ఎర్ర జెండా కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కొరకు తుది శ్వాస వరకు ఎర్రజెండా పార్టీలోనే కొనసాగారని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఎన్ని కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ఏ రోజున కూడా వెనకడుగు వేయకుండా చివరి వరకు పార్టీలోనే కొనసాగారని అన్నారు. అలాగే తన అన్నదమ్ములను అందర్నీ ఎర్రజెండా పార్టీలో కొనసాగేటట్లు తయారు చేశారని అన్నారు. తను పార్టీపై అభిమానం తో తన చేతి పై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పేరును పచ్చబొట్టుగా పొడిపించుకొని గ్రామంలో అందరికీ నేను చనిపోయే వరకు ఎర్రజెండా పార్టీ లనే కొనసాగుతానని చెప్పేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, సీనియర్ నాయకులు జనగాని పెద్ద సాంబయ్య, వల్లపు దాసు లచ్చయ్య, వీసాల నాగరాజు, వీసాల వెంకటేశ్వర్లు, పోటు మంగమ్మ, సువార్త, మల్లమ్మ, రుత కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**10 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేసేలా కార్యాచరణ**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**



ములుగు, జూలై 02 (తీన్మార్ న్యూస్): పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 244 ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 231 పాఠశాలల్లో పనులు పూర్తి ఐనవని, మిగిలిన 9 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు పరిశీలించి ధృవీకరించాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. పనుల ప్రారంభంలోనే సరిపడ నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలని పనులు ప్రారంభించిన తదుపరి నిధులు సరిపోవడం లేదని, అదనపు నిధులు కావాలని ప్రతిపాదనలు సమర్పించడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మనం చేసిన పనులు మరో 10సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, డిఈ ఎడ్యుకేషన్ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

**– సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్**



గరిడేపల్లి, జూలై 02(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల తో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు పనిబారం పెరిగిందని, కానీ పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ప్రతి పనికి వారితో చాకిరీ చేయించుకుంటూ, అందుకు తగిన వేతనంగా జీతం ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో ఇంటి ఇంటికి తిరుగుతూ సర్వే లు చేస్తు ప్రభుత్వ విధులను నిర్వహించి ఎన్నికల సమయంలో విధులను నిర్వహిస్తూ అన్ని రకాల ప్రభుత్వ సేవలు చేసిన కనీసం ఆశా వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే వారి వేతనాలు పెంచి వారి డిమాండ్ల ను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా, భవాని, రూప, నాగమణి, జయమ్మ, గోవిందమ్మ, సుజాత, భూబమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



మంచాల, జూలై 02(తీన్మార్ న్యూస్): మంచాల మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో మంగళవారం రోజు జిల్లా పరిషత్ నిధుల నుంచీ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను మంచాల మండల జెడ్ పి టి సి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుంచీ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు వేయడం జరుగుతుంది అని రోడ్డు పనులు పూర్తి అయ్యాక శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లోని చెత్త వీధుల్లో పారేయకుండా పంచాయతీ కార్మికులు తెచ్చిన ట్రాక్టర్ లో వెయ్యాలి. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీపీ నర్మదా, స్థానిక నాయకులు జాటోత్ లచ్చిరాం నాయక్, కొర్ర పాండు నాయక్, లచ్చి రాం, శివ బావోజీ, బాలాజీ స్వామి, మోతి రాం బావోజి, హ్వార్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్, జూలై 02 (తీన్మార్ న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీర్వాదంతో అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్‌గౌడ్ మంగళవారం రోజు మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంబించారు. మండల పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, ఇనాంగూడ, లష్కర్ గూడ, కవాడిపల్లి, తారమతిపేట, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు సుమారు 1కోటి 22 లక్షలు రూపాయల తో నిర్మించిన సీసీ రోడ్లను ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమాలలో వారితో పాటు జెడ్ పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, కేశెట్టి వెంకటేష్, చేగూరి వెంకటేష్, భిమగౌని భాస్కర్ గౌడ్, గ్యారా బాల లింగస్వామి, మండల్ కో-ఆప్షన్ మహమ్మద్ గౌస్ పాషా, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిఓ వినోద రెడ్డి, డిఇఇ సయ్యద్ అహమ్మద్ అబ్బాస్, ఎఇ సూర్య తేజ, సంబంధిత ప్రభుత్వ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ప్రజాపాలన మహిళా సంఘాలకు పెద్ద పీట
- మహిళా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- ఘనంగా ఎంపీటీసీల సన్మాన కార్యక్రమం
- మండల మహిళ సమాఖ్య భవనం ప్రారంభోత్సవం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూలై 02(తీన్మార్ న్యూస్): గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనీ, ప్రజాపాలన ప్రభుత్వంలో మహిళా సంఘాలకు పెద్ద పీట వేస్తామనీ, మహిళా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యంమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవనాన్ని అధికారులు, మహిళ సోదరీమణులతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, అనంతరం దంతనూరు ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్న ఆధ్వర్యంలో ఎంపీటీసీలకు పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ పద్మావతి వెంకటనారాయణ, ఎంపీటీసీ కురుమన్న శారద లక్ష్మీనారాయణ ఎంపీటీసీలకు ఘనంగా సన్మానించారు. అంతకుముందు కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్టంలో మహిళా సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళల సంఘాలకు ప్రోత్సహిస్తున్నమని కోరారు. మహిళా సంఘాల కు ఆధార్ కేంద్రాలు, మీ సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా ఎదగాలని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందిన తర్వాత ప్రభుత్వాలకే రుణాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం



రాజాపేట, జూలై 02(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాజాపేట మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మార్కశివ యాదవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల గురించి మంగళవారం తహసీల్దార్ దామోదర్ కి వినతి పత్రం అందజేశారు. గ్రూప్ – 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100మెయిన్ ఎగ్జామ్ అభ్యర్థుల అర్హత పెంచాలని గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలని డిఎస్సీ నీ వాయిదా వేసి మెగా డిస్సీ ని ప్రకటించాలని డిఎస్సీ నియామకాల్లో 33% మహిళలకు రిజర్వేషన్ కేటాయించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఐరన్ శ్రీధర్, కోలా శ్రీను, టౌన్ అధ్యక్షుడు సంఘం వేణు, యువ ముర్చా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 4 న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**– ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్**



రంగా రెడ్డి, జూలై 02(తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పై నీట్ అవకతవకల పైన ఎ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ,ఎన్ ఎస్ యు ఐ, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జూలై 4 న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని అని ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జులై 4వ తారీఖున కేజీ టు పీజీ విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు. నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనుక తీసుకోవాలని, టిఐఎస్ఎస్ ముంబై, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణచివేత చర్యలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్ లో విద్యార్థులు తల్లిదండ్రులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# అరకొర వసతులతో హాస్టళ్లు

**– తనిఖీ చేసిన హూమన్ రైట్ ఆర్గనైజేషన్**





గోదావరిఖని, జూలై 02(తీన్మార్ న్యూస్): పట్టణ ప్రాంత పలు హాస్టల్లో ఆహార వసతులు మరియు సమస్యలు ఉన్నాయని విద్యార్థులా తల్లిదండ్రులు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ కమిటీ సభ్యులను సంప్రదించడంతో మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే బీసీ హాస్టల్లను సందర్శించడంతో హాస్టల్లో సమస్యగా ఉన్నటువంటి భోజన వసతులు, మరుగుదొడ్లు, నీటి కొరత, అలాగే పిల్లలు నిద్రించే గదిలో 70 మందితో యాజమాన్యం నిర్వహించడం గమనార్ధం ఈ విషయంపై ఇన్చార్జిలతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి సంబంధిత అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిరణ్ జి,కనకయ్య, విజయ్, వంశీ రామరాజు, సాయి కృష్ణ, హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నోమాన్ జన్మదిన వేడుకలు




వలిగొండ, జూలై 02(తీన్మార్ న్యూస్): మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు వాజిద్ అలీ మనువడు నోమాన్ అలీ మొదటి సంవత్సర జన్మదిన వేడుకలు స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరై నోమాన్ అలీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు గ్రామ ప్రజలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పూర్వ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

**కర్ణకంటి రాజేష్ పూర్వ వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ**



వరంగల్, జూలై 02 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఓ ప్రకటనలో కర్ణకంటి రాజేష్ పూర్వ వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు చేస్తే 16000 మందికి విద్యార్హత ఆధారంగా వివిధ శాఖలలో సర్దుబాటు చేసారరన్నారు. ర్యాండమైజేషన్ లో పోస్టింగ్స్ రాని 168 మందికి పోస్టింగ్స్ ఇవ్వాలి, మల్టీ జోనల్ లో పోస్టింగ్స్ ఇచ్చిన వారికి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలి, వివిధ శాఖల్లోకి వెళ్లిన వీఆర్ఏలను తల్లి శాఖలోకి తీసుకురావాలి, ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న వీఆర్ఏలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి, ఇప్పటికే చాలా మంది పూర్వ వీఆర్ఏలు ఆత్మహత్య చేసుకున్నారు, ప్రభుత్వం స్పందించి పూర్వ వీఆర్ఏల జీవితాలను ఆదుకోవాలని వేడుకుంటున్నామన్నారు.

# గ్రేటర్ లో విలీనమైన కంటోన్మెంట్ బోర్డు

హైదరాబాద్: ఎట్టకేలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ వాసుల కోరిక నెరవేరింది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాను జీహెచ్ఎంపీలో విలీనం చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన విధి విధానాలకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం పౌర ప్రాంతాలను విలీనం అవుతాయి. ప్రజలకు సంబంధించిన మౌలిక సదుపాయాలన్నీ జీహెచ్ఎంసీకి బదిలీ అవుతాయి. మిలటరీ స్టేషన్ మినహా కంటోన్మెంట్ లోని నివాస ప్రాంతాలకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరించనుంది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వం పేరిట హక్కుగావున్న భూములు, ఆస్తులు కేంద్రానికే దక్కనున్నాయి. ఆయా ప్రాంతాలను విభజించేటప్పుడు బలగాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నారు. విలీనం ప్రక్రియను పూర్తి చేయాలని రక్షణశాఖ అదనపు డైరెక్టర్ జనరల్ హేమంత్ యాదవ్ ఈనెల 28న బోర్డు సీఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రం ఉత్తర్వులు ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని దాదాపు 2,670 ఎకరాల భూమి జీహెచ్ఎంసీకి బదిలీ కానుంది. అందులో 350 రెసిడెన్షియల్ కాలనీలు, 16 బజార్లు, 414 ఎకరాల కేంద్ర ప్రభుత్వ భూమి, 501 ఎకరాల లీజుకు తీసుకున్నవి ఉన్నాయి.

ప్రస్తుతం 260 ఎకరాల ఖాళీ భూములున్నాయి. బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటివరకు కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులన్నింటినీ రద్దు చేసి మున్సిపాలిటీల్లో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇటీవలే కేంద్ర రక్షణ శాఖకు లేఖ రాశారు. ఈనెల 25 కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లోనూ విలీన ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం కేంద్ర రక్షణ శాఖ అందుకు సంబంధించిన విధి విధానాలపై లేఖ రాశారు. దీని ప్రకారం కంటోన్మెంట్ లోని సివిల్ ఏరియాలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తారు. అక్కడి ప్రజలకు నిర్దేశించిన సౌకర్యాలు, మౌలిక వసతులన్నీ ఉచితంగా జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తారు. కంటోన్మెంట్ బోర్డుల ఆస్తులు, అప్పులన్నీ మున్సిపాలిటీకి బదిలీ అవుతాయి. అక్కడ ఇప్పటికే లీజులు ఇచ్చినవి కూడా మున్సిపాలిటీకి బదిలీ అవుతాయి. మిలిటరీ స్టేషన్ మినహా కంటోన్మెంట్ లోని నివాస ప్రాంతాలకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరిస్తుంది. తన పరిధిలో ఉన్న వాటిపై పన్నులను విధిస్తుంది. కేంద్ర ప్రభుత్వం పేరిట హక్కుగా ఉన్న భూములు, ఆస్తులు కేంద్రానికే దక్కుతాయి. ఈ ప్రాంతాలను విభజించేటప్పుడు, సాయుధ దళాల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు బాధ్యులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, తదుపరి కార్యాచరణ చేపట్టాలని సూచించింది. ప్రజల నుంచి అభ్యంతరాలు తీసుకునేందుకు ఎనిమిది వారాల వ్యవధి ఉంటుంది. దీనికి సంబంధించిన కమిటీ రిపోర్టు ఇచ్చాక తుది నిర్ణయం తీసుకుంటామని కంటోన్మెంట్ అధికారులు చెబుతున్నమాట. కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయని ప్రయత్నం లేదు. ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తో పలుమార్లు భేటీ అయ్యారు. మార్చి ఐదున తెలంగాణకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి

# కాసులే ముఖ్యంగా ఆసుపత్రులు...

హైదరాబాద్, కలరా నుంచి రీసెంట్ కరోనా దాకా వైద్యులు అందించిన సేవలు వెలకట్టలేనివి.. వైద్య వృత్తిని అంకిత భావంతో నిర్వర్తిస్తూ సమాజానికి వారి వంతు సేవలను అందిస్తున్నారు. సంవత్సరానికి 365 రోజులు రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం పాటుడతారు వైద్యులు, అర్ధరాత్రి తలుపుతట్టి అర్థిస్తే చీకటిని సైతం లెక్క చేయకుండా రోగి కోసం ఆలోచిస్తారు. వైద్యుడు అంటే ప్రాణాలు పోసే దేవుడిలా వైద్య సేవలందించాల్సిన డాక్టర్లు నేడు కమర్షియల్ గా డబ్బులు సంపాదించే యంత్రాలుగా తయారవుతున్నారు. ఎంబీబీఎస్ వైద్యులనుంచి ఆర్ఎంపీ వైద్యుల దాకా అందరిదీ కమర్షియల్ పంథానే.. మారుమూల పల్లెల్లో ప్రథమ చికిత్సలు అందించే ఆర్ఎంపీ, పీఎంపీలు పెద్ద పెద్ద ఆస్పత్రులతో సంబంధాలు పెట్టుకుని ఏజెంట్లుగా వ్యవహరిస్తూ భారీగా కమిషన్లు దండుకుంటున్నారు. చిన్న రోగమైనా ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరితే చాలు అవసరం లేకున్నా స్కానింగులనీ, ఎక్స్‌రేలనీ, రక్తపరీక్షలనీ ఇలా రోగిని బెంబేలెత్తిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో సైతం ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని ప్రైవేటు ఆస్పత్రులపై వైద్యశాఖాధికారులు ఇటీవల దాడులు నిర్వహించినా ఈ కమిషన్ల దందాపై మాత్రం దృష్టి కేంద్రీకరించక పోవడం గమనార్హం. దందాతో అటు ఆర్ఎంపీలు, పీఎంపీలతో పాటు ఆసుపత్రుల యాజమాన్యం లక్షలు గడిస్తున్నా రోగులు మాత్రం ఆర్థికంగా ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను పంపడం, అక్కడ అయిన బిల్లులో రావాల్సిన కమిషన్లు తీసుకోవడం నిత్య వ్యాపారంలా మారింది. గతంలో ఉన్న ఆసుపత్రులకు తోడు ఇటీవల పుట్టుకొస్తున్న ఆసుపత్రు లు ఆర్ఎంపీలకు సిరి సంపదలను తెచ్చిపెడుతున్నాయి. అటు ఆర్ఎంపీ, పీఎంపీలకు భారీగా కమిషన్లు ఇచ్చి ఇటు రోగుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. రోగుల ప్రాణాలను అడ్డం పెట్టుకొని దోపిడీ చేస్తున్న వైద్య వ్యవస్థపై ప్రజల్లో తీవ్రమైన అసహనం ఉన్నప్పటికీ ఏం చేయలేని పరిస్థితి. సాధారణ జబ్బుతో ఆసుపత్రికి వెళ్తే లేని పోని భయాందోళనలు సృష్టించి రోగిని ఆసుపత్రిలో అడ్మిట్ చేస్తున్నారు. లెక్క లేని పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా అడ్డగోలుగా మందులు ఇస్తూ రోగి జేబును గుల్ల చేస్తు న్నారు. ఆరోగ్యం బాగా లేక ఆసపత్రిలో చేరుతున్న రోగులకు బిల్లులు చూసి మానసికంగా, ఆర్థికంగా కుదేలవుతున్నారు. ఇంతటి దోపిడీ జగిత్యాల పట్టణంలోని పలు ఆసుపత్రులు మొదలుకోని జిల్లాలోని కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, దర్మపురి వంటి పట్టణాల్లోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కొనసాగుతోంది. కొన్ని ఆసుపత్రుల్లో సవ్యంగా వైద్యసేవలు అందుతున్నప్పటికీ వ్యాపారదృక్పథంతో ఏర్పాటు చేసిన పలు ఆసుపత్రుల్లో డబ్బు సంపాదించడమే లక్ష్యంగా మారింది. జిల్లాలో పలు ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ తారాస్థాయికి చేరింది. రోగి ని దోచి ఆర్ఎంపీ, మధ్యవర్తికి కొంత ఆసుపత్రి యాజమాన్యం మరికొంత పంచుకుంటున్నారు. ఇది వరకు కాలంలో రోగులను ఆసుపత్రులకు పంపే ఆర్ఎంపీలకు అడపాదడపా గిఫ్టులు ఇచ్చేవారు. కానీ గడిచిన నాలుగైదు ఏళ్లుగా ఆర్ఎంపీలకు కమిషన్లు అడ్డగోలుగా పెంచేశారు. పోటాపోటీగా ప్రైవేటు యాజమాన్యాలు అక్రమ సంపాదనకు ఆశపడి పలువురు ఆర్ ఎంపీలను ఏజెంట్లుగా, మధ్యవర్తులుగా నియమించుకుంటున్నారు. ఒక్కో ఆసుపత్రిలో ఒక్కో తీరుగా 15 నుంచి 20 శాతం కమిషన్లను అప్పజెపు తున్నారు. బహిరంగంగానే పలు ప్రైవేటు ఆసుపత్రులు మధ్యవర్తులతో బేరసారాలు కుదుర్చుకుంటున్నాయి. జగిత్యాల పట్టణంలో పదికి పైగా, కోరుట్ల పట్టణంలో అయిదారు, మెట్‌పల్లిలో సుమారు పది ఆసుపత్రుల్లో, ధర్మపురి, రాయికల్ వంటి పట్టణాల్లో సైతం ఆర్ఎంపీలు, మధ్యవర్తులకు అడ్వాన్స్‌లు చెల్లించి ప్రోత్సహిస్తుండడం గమనార్హం. ముందుగానే డబ్బులు చెల్లించి రోగుల బిల్లుల నుంచి వచ్చే కమిషన్‌ను అందులో నుంచి మినహాయించుకుంటున్నారు. పలువురు ఆసుపత్రుల నిర్వాహకులు విదేశాలకు ట్రిప్‌లకు సైతం పంపిస్తున్నారంటే వ్యాపారం ఏ మేరకు నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణలోని పలు పల్లెలు, పట్టణాల్లో పలువురు ఆర్ఎంపీలు అనధికార ఆసుపత్రులను ఏర్పాటు చేసుకుంటున్నారు. పలువురు ఆర్ఎంపీలు ఆసుపత్రు లలో నాలుగు, అయిదు బెడ్లను ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నారు. పరీక్షల పేరిట పరిచయం ఉన్న ల్యాబ్‌లకు రోగులను పంపి కమిషన్లు దండుకుంటున్నారు. రోగి పరిస్థితి కొద్దిగా తీవ్రంగా ఉంటే చాలు వెంటనే ఒప్పందం కుదుర్చుకున్న ప్రైవేటు ఆసుపత్రికి పంపడం..అక్కడి నుంచి కమిషన్ తీసుకోవడం..ఇదీ జరుగుతోంది.

# ఇక ఆన్ లైన్ లో నీట్ ఎగ్జామ్

న్యూఢిల్లీ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా అలజడి కొనసాగుతున్న వేళ ఎగ్జామ్‌ని రీషెడ్యూల్ చేస్తారన్న వార్త వినిపిస్తోంది. అందుకు సంబంధించి ఇప్పటికే కసరత్తు చేస్తోంది. త్వరలోనే దీనిపై ఓ ప్రకటన చేసే అవకాశముంది. అయితే...ఔఇఖ జఉ ఇలీజీఎబని ఈ సారి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా చేయడం ద్వారా పేపర్ లీక్‌లను అడ్డుకోవచ్చని యోచిస్తోంది. ఈ ప్రతిపాదనను కొంత మంది నిపుణులు కూడా సమర్థించారు. ఇలాంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌ని ఆన్‌లైన్‌లో నిర్వహించడమే మంచిదని సూచించారు. ఔఇఖ జఉ ఎగ్జామ్స్ నిర్వహించే బాధ్యత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీదే. అయితే..ఈ సారి పెద్ద ఎత్తున మాల్‌ప్రాక్టీస్‌తో పాటు పేపర్ లీక్ వ్యవహారం తెరపైకి రావడం సంచలనం సృష్టించింది. ఈ తరహా అవకతవకలు భవిష్యత్‌లోనూ జరిగే ప్రమాదముందని చాలా మంది వాదిస్తున్నారు. అందుకే..అసలు నీట్‌ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న వాళ్లూ ఉన్నారు. ముఖ్యంగా తమిళనాడు ప్రభుత్వం ఈ వాదనను గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ కేసుని అఃఎ విచారిస్తోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న జర్నలిస్ట్‌ని అఃఎ అధికారులు అరెస్ట్ చేశారు. అటు పార్లమెంట్‌లోనూ నీట్ వ్యవహారం దుమారం రేపుతోంది. 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఏంటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. పూర్తిగా ఈ ఎగ్జామ్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఎంబీబీఎస్, బీడీఎస్ లాంటి యూజీ కోర్సులు చేసేందుకు లక్షలాది మంది విద్యార్థులు నీట్ ఎగ్జామ్ రాస్తారు. యూనివర్సిటీల్లో సీట్ రావాలంటే ఈ పరీక్ష తప్పనిసరిగా రాయాల్సిందే. 2017 నుంచి ఈ పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నారు. అయితే..ఇప్పుడు పేపర్ లీక్ వ్యవహారంతో ఆన్‌లైన్‌లో జరపాలన్న చర్చ తెరపైకి వచ్చింది. ఊఎఖీ జఉఅ ఔఇఖ ఎగ్జామ్ ఈ పాటికే జరగాల్సి ఉన్నా నీట్ వివాదం వల్ల వాయిదా పడింది. జులై 25-27 మధ్యలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక జఉఅ- ఔఇఖ పరీక్ష ఆగస్టు 21- సెప్టెంబర్ 8 మధ్య కాలంలో జరగనుంది. ఈ రెండు టెస్ట్‌లనూ ఆన్‌లైన్‌లోనే జరపనున్నారు. ఐఐటీలు, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో అడ్మిషన్స్ కోసం నిర్వహించే ఏఇఇ ఓజీతినిబ, ఏఇఇ ఒటలజీనిఇఌవట ఎగ్జామ్స్‌ని ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఇదే తరహాలో నీట్‌నీ ఏర్పాటు చేయాలని చూస్తోంది.

# చందా దేవో? దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారింది

ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలు

న్యూ ఢిల్లీ జూలై 2: ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అపహాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధారపడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్యసభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ సినిమాలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో? దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడం కామన్‌గా మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజ్రీవాల్‌కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.

# తెలంగాణలో బీజేపీ, జనసేన పోటీ...

హైదరాబాద్: కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామి? ఏపీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనూ భాగస్వామి. పొత్తులో భాగంగా కేంద్రంలో టీడీపీకి ఎన్డీఏ ప్రభుత్వం రెండు మంత్రి పదవులు ఇచ్చింది. రాష్ట్రంలోనూ టీడీపీ సారథ్యంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం కూడా ఒక మంత్రి పదవి ఇచ్చింది. ఇలా బీజేపీతో అటు జాతీయస్థాయిలో.. ఇటు ఏపీలో పొత్తులో ఉన్న బీజేపీ.. తెలంగాణలో మాత్రం టీడీపీకి దూరంగా ఉంటోంది. పొరుగు రాష్ట్రం ఏపీలో ఉన్న మూడు పార్టీల పొత్తు తెలంగాణలో కొనసాగటంపై కొత్త చర్చ మొదలైంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉంది. బీజేపీ, జనసేన పొత్తుతో పోటీ చేశాయి. ఇక లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలిచిన బీజేపీ భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటోంది. ఇదే సమయంలో తెలంగాణలో బీజేపీ, జనసేన మైత్రిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీతో బీజేపీ కలుస్తుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శనివారం కొండగట్టు అంజన్న దర్శనం చేసుకున్నారు. తమ ఇంటి ఇలవేల్పుగా కొండగట్టు అంజన్నను పవన్ భావిస్తున్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత తొలిసారిగా కొండగట్టుకు వస్తున్నారు. పూజల తర్వాత ఆయన తిరిగి హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఇంటివద్ద సందడి నెలకొంది. పవన్ నివాసానికి వచ్చిన సినీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి సైతం వచ్చారు. మరోవైపు కొండగట్టు వెళ్తున్న పవన్‌కు సిద్ధిపేటలో అభిఆనులు ఘన స్వాగతం పలికారు. ఈ సమయంలో ఆయన తెలంగాణలో బీజేపీ?జనసేన పొత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ?జనసేన కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో ఆ పొత్తును తెలంగాణలో కొనసాగించాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఏపీలో టీడీపీతో కూడా పొత్తు ఉన్నందున తెలంగాణలో బీజేపీ?జనసేన మాత్రమే పొత్తులో ఉన్నాయి. టీడీపీని దూరం పెట్టారు. త్వరలో తెలంగాణలో జరుగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు పంచాయతీ, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ బీజేపీ?జనసేన కలిసి పోటీచేసే అవకాశం ఉంది. ఏపీలో జనసేన బలం పెరిగింది. తెలంగాణలో బీజేపీ బలం పెరిగింది. ఈ క్రమంలో రెండు పార్టీలు కలిసి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తే ఆశించిన స్థాయిలో ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ఏపీలో ఎన్నికల ఫలితాలు రాక ముందే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణ నేతలతో సమావేశం పెట్టారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి రెడీ కావాలని సూచించారు. తెలంగాణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన కూడా చేయని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇపుడు రెట్టించిన ఉత్సాహంతో టీ టీడీపీని గాడిన పెట్టాలని చూస్తున్నారు. ఏపీలో అఖండవిజయం సాధించటంతో పాటు 16 పార్లమెంటు సీట్లలో టీడీపీ గెలవటంతో చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ఉన్నారు. జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్నారు. దేశ ప్రభుత్వంలో ఆయనది ఇప్పుడు కీలక పాత్ర. అందుకే దశాబ్దకాలంగా తెలంగాణలో దాదాపు భూస్థాపితమైపోయిన పార్టీకి మళ్ళీ జవసత్వాలు కల్పించాలని అనుకుంటున్నారు. ఇంతకాలం కేసీయార్ దెబ్బకు చంద్రబాబు తెలంగాణా గురించి ఆలోచించటం మానేశారు. ఎప్పుడైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవటం, కాంగ్రెస్ అధికారంలోకి రావటం, అందులోను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవటంతో చంద్రబాబుకు కాస్త ధైర్యమొచ్చిందని అనుకోవచ్చు. అందుకనే హైదరాబాద్ లో రెగ్యులర్ గా తెలంగాణా నేతలతో భేటీ అవుతున్నారు. యువనేతకు బాధ్యతలు ఇచ్చి పాత టీడీపీ నేతల్ని చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ దిశగా కొన్ని ముందడుగులు పడటం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో అసలు పూర్తిగా జెండా ఎత్తేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఏపీకే పరిమితమని గతంలో చాలా సార్లు ప్రకటించారు. షర్మిల తెలంగాణలో ప్రత్యేక పార్టీ పెట్టిన తర్వాత అసలు ఆలోచించడం మానేశారు. కానీ వైసీపీ సానుభూతిపరుల సపోర్టు మాత్రం బీఆర్ఎస్ కు లభిస్తూ వస్తోంది. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ ఖాళీగానే ఉన్నారు. ఏపీలో ఆయన పార్టీ ఓడిపోవడంతో సమస్యలు ప్రారంభమయ్యాయి. అయితే పార్టీని విస్తరించుకునే ఆలోచన ఆయన చేయవచ్చని..

బీఆర్ఎస్ తో ఉన్న సాన్నిహిత్యం కూడా ఉపయోగపడుతుందని అంటున్నారు. ఈ పార్టీలన్నీ వస్తే.. మళ్లీ తెలంగాణ మీద ఆంధ్రా పార్టీల దాడి పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేసే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. తెలంగాణలో పూర్తిగా రాజకీయం మారిపోయింది. తెలుగుదేశం పార్టీ అయినా మరో పార్టీ అయినా సానుభూతిపరులు సమస్యలు వచ్చినప్పుడు మద్దతుగా ఉంటారేమో కానీ ఓట్ల పరంగా కలిసి వచ్చే అవకాశం ఉండదని రాజకీయవర్గాల అంచనా. తెలంగాణ రాజకీయం పూర్తిగా ఆ రాష్ట్రంతో ముడిపడిపోయింది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ కనిపిస్తోంది. చివరికి ప్రవీణ్ కుమార్ బీఎస్పీ తరపున పోటీ చేసినా పట్టించుకోలేదు. ముందు ముందు కూడా ఇతర పార్టీలు పోటీ చేసినా ప్రయోజనం ఉండదని.. ఆయా పార్టీలు నిలదొక్కుకోవడం అంత తేలిక కాదన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే పవన్ తెలంగాణలో బీజేపీతో పొత్తు కొనసాగుతుందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీతోపాటు జనసేన కూడా బలపడుతుందని ఇరు పార్టీల నేతలు భావిస్తున్నారు. బీఆర్ఎస్ తెలంగాణలో బలహీనపడుతున్న నేపథ్యంలో ఆ స్థానాన్ని ఆక్రమించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో టీడీపతో కలిసి పనిచేయడం కన్నా.. జనసేనతో కలిసి పని చేయడమే మేలని తెలంగాణ బీజేపీ నేతలు భావిస్తున్నారు.

# కల్తీ మద్యంపై ఉక్కుపాదం,,,

చెన్నై, తమిళనాడు రాష్ట్రంలో ఇటీవల కల్తీ మద్యం సేవించి 60 మందికిపైగా మృతిచెందారు. ఇలాంటి సంఘటనలు ఇదే మొదటిసారి కాదు. పలు రాష్ట్రాల్లో కల్తీ మద్యం కాటుకు అనేక మంది మృత్యువాతపడ్డారు. అయితే తాజాగా తమిళనాడులోని కళ్లకురిచ్చిలో కల్తీ మద్యం మరణాల నుంచి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు మద్యం కల్తీ ఎలా చేస్తారు. ఎవరు చేస్తారు.. ఆల్కహాల్‌లో మిథనాల్ ఎంత ప్రమాదకరం.. పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించే ఈ ప్రాణాంతక మిథనాల్ అక్రమ మద్యం తయారీదారుల చేతికి ఎలా వస్తోంది.. కల్తీ మద్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినా కల్తీ మద్యం అప్పుడప్పుడు కాటు వేస్తూనే ఉంది. తమిళనాడుతోపాటు గుజరాత్, బిహార్ రాష్ట్రాల్లో కల్తీ మద్యం కాటుకు బలయ్యేవారు ఎక్కువ. కల్తీ మద్యానికి, మత్తు కలిగించే మద్యానికి తేడా ఉంది. ప్రభుత్వ ప్రమాణాల మేరకు కాకుండా ఇష్టానుసారం మద్యం తయారు చేసి వినియోగిస్తే అది కల్తీ అవుతుంది. మత్తు కోసం మిథనాల్ కలిపితే విషపూరిత ఆల్కహాల్‌గా మారుతుంది. ఆల్కహాల్‌లో ఇథనాల్‌గా పిలిచే ఇథైల్ ఆల్కహాల్ ఉంటుంది. మిథైల్ ఆల్కహాల్‌ను మిథనాల్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రాణాంతకమైన విషపదార్థం. దీనిని పరిశ్రమల్లో కొన్ని రసాయనాల తయారీ కోసం వాడతారు. పరిశ్రమలకు సరఫరా చేసే మిథనాల్‌లో హాల్కహాల్ శాతం 90 నుంచి 100 వరకు ఉంటుంది. ఈ మిథనాల్‌ను డైల్యూట్ చేయకుండా నేరుగా తాగితే నిమిషాల వ్యవధిలోనే మనిషి చనిపోతాడు. ఈ మిథనాల్ పొట్టలో ప్రవేశించగానే పేగుల్లో మంట మొదలవుతుంది. తర్వాత నురగతో వాంతులు అవుతాయి. ఆ వాంతి ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఒక్కసారిగా ఊపిరాడకుండా చేస్తుంది. ఈ క్రమంలో మిథనాల్‌లోని విషపదార్థం నాడీ వ్యవస్థకు చేరి మెదడుకు వ్యాపిస్తుంది. దీంతో మెదడు కణాలు చనిపోతాయి. ఫలితంగా అపస్మారక స్థితికి చేరుకుని చనిపోతారు. ప్రాణాంతకమైన ఈ మిథనాల్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కఠిన నిబంధనలు ఉన్నాయి. కేవలం పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించే మిథనాల్ కొనుగోలు నుంచి వినియోగం వరకూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అనేక వ్యవస్థలు కూడా ఉన్నాయి. మిథనాల్ వినియోగానికి ఫ్యాక్టరీలు కూడా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయినా మిథనాల్ అక్రమ మద్యం తయారీదారుల చేతికి చేరుతోంది. ఫ్యాక్టరీల యజమానులతో మాట్లాడుకుని మిథనాల్‌ను కల్తీ మద్యం తయారీ కోసం తీసుకెళ్తున్నారు. ఫ్యాక్టరీల యజమానులు కూడా మిథనాల్‌ను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో కల్తీ మద్యం వ్యాపారులు కల్తీ మద్యం తయారు చేసి పేదలు, కూలీలతో తాగిస్తున్నారు. మిథనాల్ విక్రయానికి ఆంక్షలు ఉన్నాయి. మిథనాల్ కొనుగోలు చేసేందుకు లైసెన్స్ ఉండాలి. కొనుగోలు చేసిన మిథనాల్‌ను ఎలా ఉపయోగించారు? ఎంత వినియోగించారు? ఇంకా ఎంత స్టాక్ ఉంది? వంటి వివరాలతో ఫ్యాక్టరీలు రికార్డులను నిర్వహించాలి. ఇన్ని ఆంక్షలు, నిబంధనలు ఉన్నా ఫ్యాక్టరీల యజమా నులు డబ్బుల కోసం మిథనాల్‌ను అక్రమార్కులకు విక్రయిస్తున్నారు.

# ఐదుగురు మహిళలు,,, అత్యాచారం... హత్య..

మహబూబ్ నగర్, పాలమూరు జిల్లాలో సీరియల్ కిల్లర్ కలకలం రేగింది. గత నెల జరిగిన ఓ మహిళ హత్య కేసు దర్యాప్తు చేస్తుండగా పోలీసులకు ఖంగుతినేలా డొంక దొరికింది. రెండేళ్లుగా సాగిస్తున్న వరుస హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. మద్యం, ఇతర అలవాట్లకు బానిసైన ఓ కూలీ.. అత్యాచారం, హత్యలే టార్గెట్?గా నేరాలు చేస్తున్నాడు. మొత్తం ఆరు హత్య కేసుల్లో నిందితుడిగా తేలి కటకటాల పాలయ్యాడు. కూలీ అడ్డాలోని ఆడవాళ్లే ఆ దుర్మార్గుడి లక్ష్యం. డబ్బు ఆశ చూపి మహిళలతో శారీరక సంబంధాలు పెట్టుకోవడం.. అనంతరం హత్య చేయడం అతనికి పరిపాటిగా మారింది. ఇటీవలే హత్యకు గురైన ఓ మహిళా కేసు కూపీ లాగితే మిగిలిన ఐదు మర్డర్ల కహానీ బయటపడింది. కుటుంబాన్ని వదిలి, మద్యానికి బానిసై మహిళల మాన, ప్రాణాలు తీస్తున్నాడు కీచకుడు. గత నెల 23న మహబూబ్?నగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అమిస్తాపూర్?లో దాసరి లక్ష్మి అనే మహిళ దారుణ హత్యకు గురైంది. అత్యాచారం చేసిన అనంతరం లక్ష్మి గొంతుకోసి, మొఖంపై బండరాయితో మోదీ దారుణంగా చంపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న భూత్పూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలిలో దొరికిన ఆధారాలతో పాటుగా ఆ పరిసర ప్రాంతాల సీసీ కెమెరాల ఫుటేజ్?ను పరిశీలించారు. ఎట్టకేలకు నిందితుడు బోయ కాశమయ్యగా గుర్తించిన పోలీసులు అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన బోయకాశమయ్య అలియాస్ బోయ కాశీ రెండెళ్ల క్రితం ఇళ్లు వదిలి మహబూబ్ నగర్?లో ఉంటున్నాడు. స్థానికంగా కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మద్యం, ఇతర అలవాట్లకు బానిసై మహిళలపై నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కాడు. కూలీగా ఉన్న మహిళలే టార్గెట్?గా హత్యలకు పాల్పడ్డాడు నిందితుడు. డబ్బు ఆశ చూపి ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా ఐదుగురు మహిళల హత్య కేసుల్లో నిందితుడిగా తేలాడు. తానొక్కడే ఐదుగురు మహిళల హత్యలకు పాల్పడ్డట్టూ నిందితుడు కాశమయ్య పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. భూత్పూరు పీఎస్ పరిధిలో గత నెలలో జరిగిన లక్ష్మి హత్యతో పాటు గతేడాది జూలైలో జరిగిన మున్నూరు మల్లేశ్ హత్యను తానే చేసినట్లు ఒప్పుకున్నాడు. అలాగే 2022లో హన్వాడ పీఎస్ పరిధిలో సీతమ్మ, 2023లో వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ, నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి పీఎస్ పరిధిలో మరో మహిళను చంపినట్లు కాశమయ్య అంగీకరించాడు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో మహబూబ్?నగర్ రూరల్ పీఎస్ పరిధిలో మరో మహిళను సైతం హత్య చేసినట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. డబ్బుల ఆశ చూపి అమాయక కూలీ మహిళల మాన, ప్రాణాలు బలిగొన్న సైకో ఊదంతం ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక్కసారిగా కలకలం రేపింది. నిందితుడికి కఠిన శిక్ష పడేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే ప్రమాదాలు - ప్రయాణికుల భద్రతకై నేర్వాల్సిన పాఠాలు

- రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విఫలం, పరస్పర విరుద్ధమైన నిబంధనలు
- కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణాలు
- కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలి
- భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలి

హైదరాబాద్ దేశవ్యాప్తంగా జరుగుతున్న పలు రైల్వే ప్రమాదాలపై ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ ప్రధాన మంత్రికి తాజాగా వ్రాసిన లేఖలో పేర్కొంటూ భద్రతా లోపాలను ఎత్తి చూపారు. నిర్వహణా పాలు కారణంగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాక్ లపై ఒత్తిడి పెరుగుతుందని, భద్రతా చర్యలు చేపట్టడం లేదని, ఒడిషా రైలు ప్రమాదం నుండి తేరుకోకముందే 40 ప్రమాదాలు జరిగాయని వివరించారు. జూన్ 17 న 11 మంది మృతికి దారితీసిన కాంచన్‌జంగ ప్రమాదానికి కూడా ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పని చేయకపోవడం, పరస్పర విరుద్ధమైన నిబంధనల మూలంగా నెలకొన్న గందరగోళం, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడమే ప్రధాన కారణాలని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ), దాని అనుబంధ గుర్తింపు పొందిన ఇండియన్ రైల్వే ప్రమోటీ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఐఆర్ పిఓఎఫ్) తదితరులు పలుమార్లు వివిధ అంశాలపై సమర్పించిన వినతి పత్రాలను, కాగ్ తదితర నివేదికలను జత చేశారు. రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించాలని, వ్యవస్థాగత లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ (ఐఆర్ఎమ్ఎస్) పేరిట ప్రవేశపెట్టిన స్కీం పట్ల పునరాలోచన చేయాలని కోరారు.

ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థలో సిగ్నల్ విఫలమైన సమయాల్లో రైళ్ళ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు గందరగోళంగా ఉన్నాయని, ఆటోమేటిక్ బ్లాక్ సిస్టమ్స్ ఇన్ జనరల్ అండ్ సబ్సిడరీ రూల్స్ 9వ అధ్యాయంలో పేర్కొన్న నిబంధనలు పరస్పర విరుద్ధంగా వున్నాయని, వాటిని నిశితంగా సమీక్షించాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. సిగ్నల్ విఫలమైనపుడు స్టేషన్ మాస్టర్లు జారీ చేసే ట్రావెల్ అథారిటీ టిఎ-912 రెడ్ సిగ్నల్ పడినా దాటేందుకు లోకో పైలెట్లకు అనుమతిని స్తుందని, దాన్ని నిషేధిస్తున్నట్లు తూర్పు రైల్వే ఆదేశాలు జారీ చేసి ఆ మరుసటి రోజే పొరపాటున జారీ చేసామని ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నారని తెలిపారు. స్టాండర్ట్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపి)పై జోనల్ రైల్వేస్‌లో అయోమయం, గందరగోళం వుంటొందని, సిగ్నల్ వైఫల్యం తదితర పరిస్థితుల్లో అమలు చేయాల్సిన రైళ్ళ నిర్వహణా ప్రొటోకాల్స్‌లో గందరగోళానికి కారణమవుతోందని వాపోయారు. 2011-12 లో అభివృద్ధి చేసిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' నెలకొల్పక పోవడం, సిగ్నలింగ్ టెలీ కమ్యూనికేషన్ కింద కేటాయించిన బడ్జెట్లో అత్యధికంగా ట్రాఫిక్ ఉన్న రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ కంట్రోల్ తదితరములకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం, రైల్వే లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు.భద్రతా చర్యల బలోపేతంలో తాత్సారం తగదని, కృత్రిమ మేధస్సు (ఏఐ) ను సిబ్బంది తొలగింపుకు, పోస్టుల రద్దుకు వినియోగించే బదులు విస్తృతంగా స్టేషన్ డేటా లాగర్ల, లోకోమోటివ్ లలోని మైక్రో ప్రాసెసర్ల డిజిటల్ డేటాను తక్షణమే విశ్లేషించి ప్రమాదాలను నివారించాలని, నిధుల కేటాయింపును పెంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రమాద రహిత భద్రమైన రైల్వే వ్యవస్థకై వినియోగించాలని కోరారు. ఒకవేళ దేశవ్యాప్తంగా కవచ్ ను వెంటనే ఏర్పాటు చేయలేనట్లైతే కనీసం ఈటీసీఎస్ లెవెల్ 2 ను వినియోగించాలని విన్నవించారు.కనీస అవసరాలకు ప్రాధాన్యత నివ్వకుండా, సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైల్వే శాఖలో 3.11 లక్షల గ్రూప్ సి పోస్టులు, 3,018 గెజిటెడ్ క్యాడర్ సాంక్షన్ అయిన పోస్టులు ఖాళీగా వున్నా భర్తీకి నోచుకోకపోవడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో మిగిలిన ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో చాలా మంది మహిళా లోకో పైలట్లు, ఇతర సిబ్బంది రోజుకు 12 గంటలకు మించి సెలవు, విశ్రాంతి లేకుండా నిద్రలేమి, బిజీ షెడ్యూల్స్ తో పని చేస్తున్నారని తెలిపారు. రైల్వేలో పని చేస్తున్న సుమారు 8 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, సురక్షిత పని పరిస్థితులు, చట్టబద్ధ హక్కులు కోల్పోయారని, ప్రశ్నిస్తే తొలిగింపులు, సస్పెషన్లు, బదిలీలు, శిక్షలు వంటి సమస్యల మధ్య రైల్వే సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించి ఆర్ఆర్ బి దేశవ్యాప్తంగా అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల సంఖ్యను 5,696 నుండి 18,799 కు పెంచి భర్తీ చేయాలని జూన్ 19న నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సరెండర్ చేసిన, రద్దైన పోస్టులు పోను రైల్వేలో ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న 2,74,580 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కనీసం సేఫ్టీ కేటగిరీలోని 1,52,734 ఖాళీలను యుద్ధప్రాతిపదికన పూరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వాదనలు దాని స్వంత ఆడిటర్ అయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. రైలు భద్రతపై కాగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు తగ్గిందనీ, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించడం లేదని పేర్కొన్నది. 2017-2021 మధ్య జరిగిన రైల్వే ప్రమాదాలపై కాగ్ విశ్లేషణ ప్రకారం.. ఈ కాలంలో మొత్తం 2017 ప్రమాదాలు జరిగాయి. అందులో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). అంటే పట్టాలు తప్పి ఢీ కొనటం వంటి రైల్వే ప్రమాదాలే అధికంగా ఉండటం గమనార్హం. అయితే ఈ ప్రమాదాలకు కారణం 'మానవ తప్పిదం' అని నిందించటం ఏండ్లుగా ఒక సాధారణ ధోరణిగా మారిందనీ, అయితే కాగ్ నివేదిక ప్రభుత్వ వాదనలు తప్పని నిరూపిస్తున్నదని తెలిపారు.ట్రాక్ ల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యమని కాగ్ 2022 సెప్టెంబర్ నివేదికలో అక్షింతలు వేసినా, రైలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా, లోపాలు ప్రస్తావించినా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

2017-18లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ (ఆర్ఆర్ఎస్‌కే) రైల్వే భద్రతా నిధి గురించి కాగ్ ఉటంకించింది. 1127 పట్టాలు తప్పగా 289 (26 శాతం) మాత్రమే పునరుద్ధరణ పనులకు నోచుకున్నాయని వివరించింది. ఆర్ఆర్ఎస్‌కే నుంచి ప్రాధాన్యత-1 పనులపై మొత్తం వ్యయం 2017-18లో 81.55 శాతం నుంచి 2019-20లో 73.76 శాతానికి తగ్గుదల ధోరణిని చూపించిందని పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ పనులకు 2018-19లో నిధుల కేటాయింపు రూ.9607.65 కోట్ల నుంచి 2019-20లో రూ.7417 కోట్లకు తగ్గిందని కాగ్ వివరించింది. అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ రైల్వే కోసం 2019-20లో మొత్తం వ్యయంలో ట్రాక్ పునరుద్ధరణ కోసం ఖర్చు చేసినది 3.01 శాతమే కావటం గమనార్హం. భద్రతకు సంబంధించిన పనులకు ఆర్థిక సాయం అందించటానికి ప్రత్యేక నిధిని సృష్టించే ఏకైక ఉద్దేశ్యం విజయం సాధించ లేకపోయిందని కాగ్ పేర్కొన్నది. పట్టాలు తప్పడానికి ప్రధాన కారణం ట్రాక్ నిర్వహణ అని వివరించింది. భారత రైల్వే లక్షలాది ఖాళీలతో, నామ మాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో కార్యకలాపాలను నిర్వహించిందని కాగ్ వెల్లడించింది. ట్రాక్ ల సమర్ధవంతమైన నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ, రోలింగ్ స్టాక్ మొదలైన వాటితో పాటు తగిన సంఖ్యలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడం మరియు అన్నింటికంటే ముఖ్యంగా రైల్వే ఆపరేషన్ యొక్క వివిధ విధుల మధ్య సమర్ధవంతమైన సమన్వయంపై ఆధారపడి ఉంటాయి. వీటన్నింటినీ నిర్లక్ష్యం చేయబడ్డాయని తెలిపారు. 2017 లో సమర్పించిన భద్రతపై టాస్క్ ఫోర్స్ సిఫార్సులను, 2015 లో రైల్వే మంత్రిత్వ శాఖ 'శ్వేతపత్రం'ను అమలు చేయలేదు. పాత ట్రాక్ ను యుద్ధ ప్రాతిపదికన మార్చాల్సి ఉంటుందని, కానీ ఆర్థిక వనరులు లేమి సాకుతో చేయకపోవడంతో బ్యాక్ లాగ్ పెరుగుతూనే ఉన్నదని, అదే సాకుతో పాతబడి పోయిన సిగ్నల్ గేర్ ను కూడా మార్చటం లేదని అన్నారు.రైల్వేలు ప్రజల ఆస్తియని,మన ప్రజల సొమ్ముతో భారత కార్మికుల కష్టాలతో భారతీయ రైల్వేలు నిర్మించబడ్డాయని పేర్కొన్నారు. రైళ్ళు, రోడ్లు సామాన్య ప్రజలకు సరసమైన రవాణాను అందించడానికి ఉద్దేశించబడినవని, ఇవి ఏ ప్రభుత్వమైనా తన పౌరులకు సరసమైన ధరలకు భద్రతతో అందించాల్సిన సేవలని గుర్తు చేశారు. ప్రైవేటు కార్పొరేట్లకు లాభాలను ఆర్జించే మార్గాన్ని సృష్టించేందుకు భారతీయ రైల్వేలను ప్రైవేటీకరించవద్దని కోరారు.

## అనుమానంతో ప్రియురాలి దారుణ హత్య

రంగారెడ్డి: ఉప్పల్ బగాయత్ లో ఓ మహిళా రియలేస్టేట్ వ్యాపారిని ప్రియుడే కారు తో ఢీకొట్టి మర్ధర్ చేసిన వైనం ఇది. కొమ్మువారి మంజుల(40) అనే మహిళ ఎస్ ఎన్ ఎస్ రియల్ ఎస్టేట్ కంపెనీలో డైరెక్టర్ గా పనిచేస్తుంది. మంజులతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న చంద్రమౌళి, మంజుల మరో వ్యక్తితో చనువుగా ఉంటుంది అనే అనుమానంతో కారుతో ఢీ కొట్టి హత్య చేశారు. రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి చెందిన పెన్నాం చంద్రమౌళి (47) ఉప్పల్ నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ కంపెనీలో డైరెక్టర్ మంజుల వద్ద పనిచేస్తున్నాడు. చంద్రమౌళికి మంజులతో మూడేళ్ల నుంచి వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మూడు నెలల నుంచి మరో వ్యక్తితో సదరు మహిళ సన్నిహితంగా ఉందని చంద్రమౌళి అనుమానం పెంచుకున్నాడు. అంతే కాకుండా మృతురాలు చంద్రమౌళి దగ్గర నుంచి రూ.28 లక్షలు తీసుకొని అడిగితే ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో ఆమె మీద కక్ష పెంచుకొని మద్యం సేవించి ఆదివారం రాత్రి సమయంలో ఉప్పల్ భగయత్ కి తీసుకవచ్చి కారుతో ఢీ కొట్టి హత్య చేశాడు. మృతురాలు దుస్తులు లేకుండా మర్డర్ కావడం పలు అనుమానాలు కల్గిస్తుంది. నిందితుడు నేరుగా ఉప్పల్ పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరస హత్యలతో బెంబేలెత్తున్న హైదరాబాద్ నగరం.

### చాదర్ ఘాట్ పీ ఎస్ కు కూత వేటు దూరంలో అర్ధరాత్రి రౌడీ షీటర్ దారుణ హత్య.


హైదరాబాద్: పాతబస్తీ చాదర్ ఘాట్ పరిధి చాదర్ ఘాట్ పీ ఎస్ కు కూత వేటు దూరంలో అర్ధరాత్రి మలక్ పేట మెట్రో స్టేషన్ మెట్ల వద్ద రెయిన్ బజార్ కు చెందిన సయ్యద్ నజఫ్ అలీ అనే రౌడీ షీటర్ దారుణ హత్య.మృతుడు నజఫ్ అలీ పాతబస్తీలోని మీర్ చౌక్,రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్స్ రౌడీ షీటర్ అని పోలీసులు తెలిపారు. నజఫ్ అలీ పై 3 మర్డర్ కేసులు ఉన్నా...2021 నుంచి ఎలాంటి క్రిమినల్ ఆక్టివిటీ లేదని తెలుస్తుంది.నజఫ్ అలీ పై గుర్తు తెలియని వ్యక్తులు చదార్ ఘాట్ లోని మలక్‌పేట మెట్రో వద్ద దగ్గర కత్తులతో దాడి చేసి హత్య చేశారు. నగరంలో జరుగుతున్న హత్యల నేపథ్యంలో ఓ రెండు రోజులు మాత్రమే తూతూ మంత్రంగా నగరంలో హడావుడి చేసిన పోలీసులు.అదే రీతిలో హత్య జరడం తో మరోమారు పోలీసు వ్యవస్థ ఉలిక్కిపడింది. పోలీసు ఉన్నత అధికారులు డీసీపీ స్నేహ మెహ్రా, ఏసీపీ మలక్ పేట శ్యామ్ బాబు.డాగ్ స్క్వాడ్,క్లూస్ టీమ్ తో క్లూస్ సేకరించి, మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీ కి తరలించిచాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి

### సిపి ఎం. శ్రీనివాస్

రామగుండం: చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరిగురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.? బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు మరియు పోలీస్ శాఖా పరంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ. మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీంలు, ఏర్పాటు చేసి అందరి సమన్వయంతో విధులు నిర్వర్తించి రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్. ఐజి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు



చేయడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని సిపి తెలిపారు.

రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలో ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తూ కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ లకు సమాచారం అందించాలని ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24/7 అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మంచిర్యాల సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9848815120,
జైపూర్ సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9441122702
బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9490435081
పెద్దపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 8712656507
గోదావరిఖని సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9885508894 లకు ఫోన్ చేసి సమాచారం అందించగలరు అని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

### -- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్:వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. నేడు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్ తో కలిసి వైద్యాధి కారులతో, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, సంక్షేమ హాస్టళ్ళ అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డ్రెయినేజీలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలన్నారు. త్రాగు నీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్ర పరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వారానికి రెండు రోజులు అనగా డ్రై డే పాటించాలని అన్నారు.వర్షా కాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణ మవుతాయని అలా జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో చర్చించుకున్న అంశాలన్నీ ఆచరణలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీ రాజ్, అంగన్ వాడీ, ఆశ,స్వయం సహాయక సంఘాల తో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పట్టణాల్లో మునిసిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకొని వార్డులలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, పాటశాలలో, కాలేజి, హాస్టళ్ళలో పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రోగ్రాం అధికారులు సందర్శన ప్రణాళికలు రూపొందించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజు వారీగా యాక్షన్ ప్లాన్ నివేదికలు రూపొందించి అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ కళావతి బాయి, డిప్యుటీ సి.ఈ.ఓ నర్మద, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ఎస్.సి, మైనారిటీ శాఖల అధికారులు బాలరాజు, శ్రీనివాసరావు, డి.ఈ.ఓ రామారావు, మిషన్ భగీరథ ఈ.ఈ. ఎం.కిషన్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఎ. శాంతి కుమారి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ అంబరీష్,మహబూబాబాద్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు నరేందర్, నరేష్ రెడ్డి, రంజిత్, ప్రోగ్రాం అధికారులు బిందు శ్రీ, డాక్టర్ సుధీర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, హెల్త్ ఎద్యుకేటర్లు కె.వి.రాజు, పురుషోత్తం, డి.డి.ఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్ లో ఎమెర్జెన్సీ

న్యూయార్క్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో ఇటీవల కొద్దిసేపు ఎమర్జెన్సీ ప్రకటించారు. దీంతో వ్యోమగాములంతా సురక్షిత స్థావరాల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. ఐఎస్ఎస్‌కు అత్యంత సమీపంలో భారీగా ఉప గ్రహ వ్యర్థాలు సంచరించడంతో ఈ పరిస్థితి నెలొకంది.ఐఎస్ఎస్‌కు అతి సమీపంలో ఓ ఉపగ్రహం ముక్కైంది. శకలాలలను విడుదల చేసింది. ఈవిషయాన్ని నాసా గుర్తించింది. వెంటనే అంతరిక్షంలోని వ్యోమగాములకు విషయం తెలిపి అలర్ట్ చేసింది. గ్రహ శకలాలు ఐఎస్ఎస్‌ను ఢీకొనే ప్రమాదం ఉన్నందున సురక్షిత స్థావరాల్లో తలదాచుకోవాలని సూచించింది. దీంతో ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములంతా వారికి సంబంధించిన స్పేస్ క్రాఫ్ట్‌ల్లోకి వెళ్లిపోయారు.ఇక జూన్ 5న ఐఎస్ఎస్‌కు చేరుకున్న భారత సంతతి వ్యోమగామి సునీతావిలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ వారు అంతరిక్షంలోకి వెళ్లిన స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లోకి వెళ్లి దాక్కున్నారు. స్టార్‌లైనర్ మరమ్మతుల కారణంగా వారు ఇప్పటికీ ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. షెడ్యూల్ ప్రకారం వారు జూన్ 15న భూమికి తిరిగి రావాల్సి ఉంది. కాని స్పేస్ క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపాలతో అక్కడే ఉండిపోయారు.ఇదిలా ఉంటే.. నాసా సూచన మేరకు ఐఎస్ఎస్‌లో సుమారు గంటపాటు ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ క్రమంలో నాసా సైంటిస్టులు మిషన్ కంట్రోల్స్ అక్కడి వ్యర్థాల గమనాన్ని పరిశీలించారు. ముప్పు లేదని నిర్ధారించుకున్న తర్వాత వ్యోమగాములకు క్లియరెన్స్ ఇచ్చారు. రష్యాకు చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం రిస్యూర్స్? 1 రెండేళ్ల క్రితం నిరుపయోగంగా మారింది. ఇది భుధవారం దాదాపు 100 ముక్కలైంది. ఈ పరిణామాలు మొత్తం ఐఎస్ఎస్‌కు సమీపంలో జరగడంతో కొన్ని గంటలపాటు శకలాలు వెలువడ్డాయని లియో ల్యాబ్స్ అనే స్పేస్ ట్రాకింగ్ సంస్థ పేర్కొంది. మరోవైపు రష్యాకు చెందిన రాస్‌కాస్మోస్ ఏజెన్సీ నుంచి ఎలాంటి వివరణ లేదు. ఇప్పటికే అంతరిక్షంలో వేల సంఖ్యలో గ్రహ శకలాలు సంచరిస్తున్నాయి. అవి ప్రస్తుతం పనిచస్తున్న శాటిలైట్లకు ముప్పుగా మారాయి.

# ప్రాణం కాపాడిన యాపిల్ వాచ్

కరీంనగర్, మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీ అభివృద్ధి చెందుతుంది. స్మార్ట్ పరికరాల హవా కొనసాగుతోంది. ఆరోగ్య సమస్యలను అలర్ట్ చేసేందుకు స్మార్ట్ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. స్మార్ట్ వాచీలు, స్మార్ట్ రింగ్ లు , స్మార్ట్ బ్యాండ్ లు ఇలా పేరు ఏదైనా సరే ఫిట్నెస్, హెల్త్ ఇష్యూస్ పై అలర్ట్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్మార్ట్ వాచ్ లలో ఫీచర్లు శరీర కదలికలను బట్టి ఫిట్నెస్ లెవల్స్, హార్ట్ బీట్, పల్స్ చెప్పేస్తున్నాయి. దీంతో ఇటీవల స్మార్ట్ వాచ్ ల వినియోగం పెరిగింది. వీటిల్లో ముఖ్యంగా యాపిల్ స్మార్ట్ వాచ్ లకైతే ప్రత్యేక డిమాండ్ ఉంది. వీటిల్లో రీడింగ్స్ కచ్చితత్వం ఉంటాయని ప్రజల్లో నమ్మకం. యాపిల్ వాచ్ ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి సరైన సమయంలో హెచ్చరికలు జారీచేస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాపిల్ వాచ్ బీజేపీ నేత ప్రాణం కాపాడిందిరాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ యాపిల్ వాచ్ వాడుతున్నారు. గత కొంత కాలంగా కొంత దూరం నడిస్తే ఆయాసం, ఛాతిలో నొప్పి, మంటలా ఉన్నా ఆయన పెద్దగా పట్టించుకోలేదు. గ్యాస్ట్రిక్ సమస్య అనుకుని వదిలేశారు. అయితే ఆయన వాడుతున్న యాపిల్ వాచ్ ఓ అలర్ట్ పంపింది. గుండెపోటు ప్రమాదం ఉందని దాని సారాంశం. దీంతో ఆయన నిర్లక్ష్యం చేయకుండా గుండెకు సంబంధించిన ఇబ్బంది ఉందని వరంగల్ వైద్యులను సంప్రదించారు. రామకృష్ణను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన రెండు రక్తనాళాలు మూసుకుపోయాయని గుర్తించారు. దీంతో ఆయన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి వెళ్లారు. యశోదలో వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్య సేవలు పొందారు. గత కొద్ది కాలంగా వాడుతున్న యాపిల్ వాచ్ తన ప్రాణాలను కాపాడిందని బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ అన్నారు.యాపిల్ వాచ్ ఆరోగ్య పరిస్థితిని తెలియజేసే సామర్థ్యాలను కలిగి ఉందని మరోసారి నిరూపించింది. తీవ్రమైన గుండె పరిస్థితిని గుర్తించడంలో సహాయపడింది. కెనడాకు చెందిన 44 సంవత్సరాల వయసు గల ట్రావిస్ చామర్స్ అనే అగ్నిమాపక సిబ్బంది తన కుమారుడితో కలిసి రోడ్ హాకీ ఆడుతున్నాడు. అతని ఛాతీలో అకస్మాత్తుగా నొప్పి మొదలైంది. తీవ్రమైన తలనొప్పి కూడా వచ్చింది. మొదట్లో ఈ లక్షణాలు ఫ్లూ లేదా అలెర్జీల కారణంగా ఉన్నాయని భావించాడు. చామర్స్ వెంటనే తన హృదయ స్పందన రేటు అసాధారణంగా పెరిగినట్లు తెలుసుకున్నాడు. అతని యాపిల్ వాచ్ నుంచి వచ్చిన నోటిఫికేషన్ తో వెంటనే వైద్యులను సంప్రదించాడు. చామర్స్ యాపిల్ వాచ్ గుండెలో పరిస్థితి సక్రమంగా లేదని, వేగవంతమైన హృదయ స్పందన రేటు ఉందని నోటిఫికేషన్ పంపింది. ఇది స్ట్రోక్, గుండె ఆగిపోయే ప్రమాదాన్ని పెంచుతుందని తెలిపింది. దీంతో వైద్యులను సంప్రదించగా.. గుండెలో సమస్య ఉందని గుర్తించి చికిత్స అందించారు. యాపిల్ స్మార్ట్ వాచ్ తన ప్రాణాన్ని కాపాడిందని చికిత్స తర్వాత అతడు స్థానిక మీడియాతో చెప్పాడు.

# 292 కోట్ల మొక్కలా... 12 వేల కోట్లా...

## హరిత హారం లెక్కలు తీస్తున్న సర్కార్

హైదరాబాద్, జూలై 2, తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరు మారుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా వర్షాకాల ఆరంభంలో చేపట్టే ఈ మొక్కలు నాటే కార్యక్రమం బీఆర్ఎస్ హయాంలో హరితహారంగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాత ఆనవాళ్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ పథకానికి ఒకప్పుడు ప్రారంభంలో పెట్టిన పేరునే కొనసాగించే ప్రక్రియ చేపట్టింది. .2015-16 నుంచి తొమ్మిది విడతలుగా చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' పథకం కింద ఇప్పటి వరకు 292 కోట్ల మొక్కలు నాటినట్లు, రూ.11,747 కోట్ల ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్న నేపథ్యంలో వ్యయానికి అనుగుణంగా ఫలితాలు రాలేదనే అనుమానాలను సీఎం రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రి వ్యక్తం చేసినట్టు సమాచారం. . విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు హరితహారం పథకంలో నిధుల దుర్వినియోగం జరిగినట్టు భావిస్తున్నారు. నాటిన మొక్కలకు రెండింతలు రికార్డుల్లో నమోదు చేయడం, ఆ తర్వాత ఆ మొక్కలు చనిపోయాయని పేర్కొంటూ మళ్లీ మొక్కలు నాటినట్లు చూపడం వంటివి జరిగాయని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా నిధుల దుర్వినియోగంపై కమిటీ వేద్దామని ఆమె ఈ సందర్భంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. దీనికి సీఎం స్పందించి వందల కోట్ల మొక్కలు నాటినట్లు గణాంకాలున్నాయని, ఆ స్థాయిలో పచ్చదనం పెరగలేదని అన్నారుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వన మహోత్సవం పేరుతోనే పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించేవారు. 1950 లో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా..ఈ సంవత్సరం 75 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంలో తాజాగా ఈ కార్యక్రమానికి'వజ్రోత్సవం వన మహోత్సవం'గా నిర్వహించనుంది. పనిలో పనిగా గత పదేళ్లుగా మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కొంత మందికి హరిత ఆహారంగా మారింది. హరిత హారం కార్యక్రమంలో నిధులను కైంకర్యం చేసి మొక్కుబడిగా హరిత కార్యక్రమం నిర్వర్తించి అందినకాడికి నిదులు దోచుకున్నవారిపై కాంగ్రెస్ సర్కార్ నజర్ పెట్టనుంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొన్ని అంశాల్లో కమిటీ వేసి విచారణ జరిపిస్తోంది. మరికొన్ని వాటిపై ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన హరిత హారం పథకంపై నూతన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో నాటిన మొక్కలు, చేసిన ఖర్చు, నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు కమిటీ వేయాలని భావిస్తోంది. అంతకుముందే గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతల గ్రామాలు, ప్రాతినిథ్యం వహించినన నియోజకవర్గాల్లో పథకం అమలు తీరుపై అధ్యయనం చేయాలని సర్కార్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.కేసీఆర్ , కేటీఆర్, హరీశ్రావులాంటి కీలక నేతల నియోజకవర్గాలు, వాటి పరిధిలోని గ్రామాలలో నర్సరీలు నెలకొల్పేందుకు చేసిన ఖర్చు, నాటిన మొక్కలు, ప్రస్తుత పరిస్థితిపై వాస్తవాలు తేల్చాలని ఆదేశించారు. ఆయా పంచాయతీల పరిధిలో నాటిన మొక్కలెన్ని, ప్రస్తుతం ఉన్నవి ఎన్ని అనేది తెలియాలని అన్నట్లు సమాచారం. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలని తన కార్యదర్శిని ఆదేశించినట్లు తెలుస్తోంది. . ప్రస్తుతానికి హరిత హారం పథకం విషయంలో కమిటీ వేసేందుకు నిర్ణయం తీసుకోలేదని, ప్రాథమికంగా కొన్ని గ్రామాల్లో అధ్యయనం చేసి, అందులో తేలిన అంశాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిపై కమిటీ వేయడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాల సమాచారం.

# హైదరాబాద్ లో డీజే డ్రగ్స్....

హైదరాబాద్, జూలై 2: మొదట ఫుల్ జాయ్.. ఎక్కడ లేని ఉత్సాహం, అంతకుమించిన ఉత్తేజం.. మబ్బుల్లో విహరించే ఫీలింగ్.. ఇది ఫస్ట్ స్టేజ్.. ఆ తర్వాత మనకు తెలియకుండానే మనం బానిసలమైపోతాం.. ఇది సెకండ్ స్టేజ్.. ఇక ఆ తర్వాత కుంగి, కృశించిపోవడం.. అటు నుంచి అటే టపా కట్టేయడం.. ఇది ఫైనల్ స్టేజ్.. దీనంతటికి కారణం.. డ్రగ్స్.. ఇప్పుడా డ్రగ్స్ మహమ్మారి తెలంగాణలో డేంజర్ బెల్స్ మోగిస్తుంది. పబ్స్ వేదికగా యువతను మెల్లిగా మింగేస్తోంది.డీజే.. పబ్స్‌లో చెవులకు మత్తెక్కిస్తూ.. మనల్ని మనం మరిచిపోయేలా చేసి బాడీతో డాన్స్ చేపించడం వారి పని.. మూడ్‌కు తగ్గ బీట్‌ను ప్లే చేస్తూ కాళ్లని కదిలేలా చేసి.. మ్యూజిక్‌తోనే నిషా ఎక్కించడం వారి పని.. కానీ మ్యూజిక్‌తో మ్యాటర్ వర్కౌట్ అవడం లేదనుకున్నారేమో.. సైడ్ బిజినెస్‌గా డ్రగ్స్ అమ్మడం మొదలుపెట్టారు. ఇప్పటికే అలవాటైన వారికి అమ్ముతూ.. కొత్తవారికి అలవాటు చేస్తూ అతి పెద్ద క్రైమ్ చేస్తున్నారు. రీసెంట్‌గా డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడుతున్న వాళ్లలో డీజేలు ఎక్కువగా ఉన్నారు. లెటెస్ట్ న్యూస్ ఏంటంటే.. హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్ముతూ మరో ఇద్దరు డీజేలు పట్టుబడ్డారు. వీరి నుంచి ఓజీకుశ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని బెంగళూరు నుంచి తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతున్నారు ఈ ఇద్దరు ప్రబుద్ధులు.వీరిద్దరే కాదు.. ఈ మధ్య డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిలో ఎక్కువగా డీజేలు ఉంటున్నారు. వీరితో ఎక్కువ మందికి పరిచయాలు ఉండటం.. పబ్‌లతో మంచి రిలేషన్ మెయింటేన్ చేస్తుండటంతో డ్రగ్స్ స్మగ్లర్లంతా వీరినే రంగంలోకి దించుతున్నట్టు అనుమానాలున్నాయి. అంతేకాదు.. ఈ మధ్య డ్రగ్స్‌తో పట్టుబడేవారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. థాంక్స్ టు నార్కోటిక్ డిపార్ట్‌మెంట్.. బట్ ఇంత మంది డ్రగ్స్‌కు ఎలా అలవాటు పడ్డారనేది ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. ఎందుకంటే ఈ మహమ్మారికి బానిసైన వారి పరిస్థితి దారుణంగా ఉంటుంది. వారికి మెరుగైన చికిత్స అందించి మాములు మనుషులను చేయాల్సి ఉంటుంది. లేదంటే చాలా తీవ్రమైన పరిణామాలుంటాయి.టెన్షన్ పడటం.. చికాకు.. హైపర్ యాక్టివ్‌నెస్, డ్రగ్స్ సంపాదించేందుకు ఎంతకైనా తెగించడం.. వీక్‌గా అయిపోవడం.. నిద్రలేమి.. అనవసరపు ఆవేశం ఇలాంటివన్ని బయటికి కనిపించగా ఇమ్యూనిటీ తగ్గిపోవడం.. హార్ట్ కు సంబంధించిన ఇష్యూస్ రావడం, లివర్ దెబ్బతినడం మొత్తం నాడీ వ్యవస్థ దెబ్బతినడం లాంటివి బయటికి కనిపించని సమస్యలు.. ఇవన్నీ డ్రగ్స్ పుణ్యమే.. అయినా కూడా చదువుకున్న యువత కూడా వీటికి బానిసవుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఓ సంస్థ చేసిన సర్వే ప్రకారం.. ఇండియాలో 14.6 కోట్ల మంది ఆల్కహాల్‌కు బానిసలుగా ఉన్నారు. ఇది .. అలవాటు కాదు.. బానిసలుగా ఉన్నారు. ఇక 3 కోట్ల మంది డ్రగ్స్ వాడుతున్నారు. వీరిలో ఎనిమిది లక్షల మంది అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. వీరి ఫ్యూచర్ ఇప్పుడు అంధకారంలోకి వెళ్లినట్టే.అసలు డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎలా వస్తున్నాయి? అనే దానిపై ఫోకస్ చేయాలి. అప్పుడప్పుడు హడావుడి చేసి వదిలేయడం కాకుండా.. ఈ మధ్య నార్కోటిక్స్ బ్యూరో చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. కానీ ఈ తనిఖీలను మరింత పెంచాలి.. చెక్‌పోస్ట్‌లలో మరింత అలర్ట్‌గా ఉండాలి. అప్పుడే రాష్ట్రంలోకి డ్రగ్స్ ఎంటర్ కాకుండా ఉంటుంది. కానీ స్మగ్లర్లు మరింత తెలివి మీరి ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. పక్కాగా ఓ సప్లై చైన్‌ను ఏర్పాటు చేసుకున్నట్టు కనిపిస్తోంది. వీటికి బ్రేక్ వేయాలి.. అప్పుడే డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణ.. డ్రగ్ ఫ్రీ నేషన్‌గా ఇండియా ఏర్పడుతోంది.

# వలస బాటలో మరి కొంత మంది...

హైదరాబాద్, జూలై 2: తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు తిరుగులేని శక్తిగా చక్రం తిప్పిన బీఆర్ఎస్? ఓటమి తర్వాత పరిస్థితులు మారిపోతున్నాయి. పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో సంక్షోభం నెలకొనే పరిస్థితులు ఉన్నాయి.గడిచిన వారం రోజుల్లో ముగ్గురు ఃఖీా శాసనసభ్యులు పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. తాజాగా శుక్రవారం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన కాలె యాదయ్య హస్తం కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే.జూన్ 21వ తేదీన బాన్సువాడకు చెందిన రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఆ రెండు రోజులకే జగిత్యాల నుంచి గెలిచిన డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. దీంతో కేవలం వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడారు.గత నవంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. కేవలం 39 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఇక ఇటీవలే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పూర్తిగా తేలిపోయింది. ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత? ముగ్గురు ఃఖీా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. వీరిలో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ నుండి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి గెలిచిన తెల్లం వెంకట్ రావు ఉన్నారు. తాజా ఫిరాయింపులతో కలిపి మొత్తం ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు? కాంగ్రెస్ పార్టీలో చేరారు.జూలై రెండో వారంలో బడ్జెట్ సమావేశాలకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆ లోపే మరో ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత చెప్పారు.పటాన్ చెరు నియోజకవర్గం నుంచి గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి హస్తం పార్టీ పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నట్లు సదరు సీనియర్ నేత తెలిపారు. గత మూడు రోజులుగా ఆయన ఢిల్లీలోనే ఉన్నారని? చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఆయన చేరికకు సంబంధించి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెప్పుకొచ్చారు.ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుతో తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ బలం 71కి చేరుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది ఎమ్మెల్యేలను గెలుచుకున్న ఆ పార్టీ? కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా గెలిచింది."రాబోయే నాలుగున్నరేళ్లలో ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు వాటిల్లోద్దని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రభుత్వాన్ని సుస్థిరం చేసుకునేందుకు వీలైనంత ఎక్కువ మంది ఎమ్మెల్యేలను ఆకర్షించటమే లక్ష్యంగా పెట్టుకుంది. ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలను వర్తించకుండా ఉండాలంటే? కనీసం 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకోవాల్సి ఉంటుంది" అని రాజకీయ విశ్లేషకుడు అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా సమర్థించుకుంటున్నారు. 'ఆరు నెలల్లో మా ప్రభుత్వాన్ని కూల్చివేస్తానని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ చెప్పారు. భారతీయ జనతా పార్టీ నాయకులు మా పార్టీ ఎంతో కాలం నిలవదని అంటున్నారు. మేం ఎందుకు మౌనంగా ఉండాలి? మా ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలి కదా' అని గురువారం న్యూ ఢిల్లీలో మాట్లాడుతూ సమాధానమిచ్చారు.గత వారం ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన వెంటనే? కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో మిగిలిన ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుపై భరోసా ఇస్తూ పార్టీలోనే ఉండాలని కోరారు. పోయినవాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.ఈ ఫిరాయింపులతో కలవరపడాల్సిన అవసరం లేదు. నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. ఇలాంటి నాయకులపై ఆందోళన విరమిద్దాం. ఈ ఫిరాయింపుదారుల స్థానంలో మంచి నాయకులను తయారు చేసే సత్తా పార్టీకి ఉంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది" అని కేసీఆర్ చెప్పుకొచ్చారు.ఓవైపు కేసీఆర్ తో సమావేశాలు నిర్వహిస్తూనే? మరోవైపు పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారగా? మరికొంతమంది కూడా అదే బాటలో వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# పూడికలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు

మహబూబ్ నగర్, జూలై 2, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ పూడికతో నిండుకుంటోంది. ప్రతీ ఏడాది ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా ప్రాజెక్టులో పూడిక పేరుకపోతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. దీంతో జూరాలపై ఆధారపడిన ఉమ్మడి జిల్లాకు త్రాగు, సాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జూరాల ప్రాజెక్ట్?లో పూడిక ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా ప్రజలకు శాపంగా మారుతోంది. జలాశయం ప్రధాన క్రస్ట్ గేట్ల దిగువన స్లూయిజ్?లు లేకపోవడంతో ప్రతీ సంవత్సరం పూడిక పేరుకుపోతోంది. దీంతో జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యంపై ఈ భారం పడుతోంది. ఈ కారణంగా నీటి నిల్వలు తక్కువగా ఉండడంతో అటూ త్రాగు, ఇటు సాగునీటి అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చలేకపోతోంది ఈ జలప్రదాయని. 1995లో ప్రారంభమైన జూరాల జలాశయం వాస్తవంగా గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలు. పూడిక కారణంగా డ్యాంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని 2013లో 9.657టీఎంసీలకు సాగునీటి శాఖ అధికారులు తగ్గించారు. దీని కారణంగా జలశయంలో నీటి నిల్వ 2.283టీఎంసీల మేర తగ్గిపోయింది. నీటి నిల్వకు డ్యాంలో లోటు ఏర్పడడంతో పాటు వరదలు వచ్చే సమయంలో జలాల ఎత్తిపోతలకు కూడా ఇబ్బందులు ఎదరవుతున్నాయి. ప్రస్తుతం జూరాలలో మరోసారి పెద్ద ఎత్తున పూడిక పేరుకుపోయింది. ఎగువన నుంచి వస్తున్న వరదల కారణంగా ప్రాజెక్ట్?లో ప్రతి ఏడాది పూడిక వచ్చి చేరుతోంది. మరోసారి ప్రాజెక్ట్?లో పూడికపై అధికారులు సమీక్ష చేస్తే మళ్లీ నీటినిల్వ సామర్థ్యం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్?లో సుమారు 2 టీఎంసీలకుపైగా సామర్థ్యం తగ్గగా మళ్లీ మరో 2-3టీఎంసీల నీటినిల్వ తగ్గిస్తే త్రాగు, సాగు అవసరాలపై పెను ప్రభావం పడనుంది.నీటి పారుదల శాఖ అధికారుల లెక్కల ప్రకారం ఒక టీఎంసీ నీటినిల్వతో ఒక పంటకు పదివేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. దీంతో ప్రతి పదేళ్లకు ఒకసారి పూడిక సమస్య కారణంగా గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం తగ్గించాల్సి వస్తే రానున్న రోజుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రధాన ఎత్తిపోతల పథకాలకు, తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తప్పేలా లేవు. గతేడాది ఏకంగా జూరాల ఆయకట్టు సాగుకు రబీలో క్రాప్ హాలీడ్ ప్రకటించాల్సిన దుస్థితి వచ్చింది. దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాగు, తాగు నీటి అవసరాలను తీర్చుతున్న ఇంత పెద్ద జలాశయం మనుగడకు పూడిక ముప్పు కాకుండా ఉండాలంటే ప్రభుత్వం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మరో ఏడాది స్మార్ట్ మిషన్ గడువు

కరీంనగర్, స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియ నుంది. రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్ లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతు న్నాయి. కరీంనగర్ లో 25 పనులు పూర్తయ్యాయి. రూ. 287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రానికి తెలియజేశారు.స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున, ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగిం చాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సూచించింది.హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా ఇటీవల ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రం స్మార్ట్ సిటీ పనుల గడువును పెంచింది.స్మార్ట్ సిటీ అనే పదం 2009 ఆర్థిక సంక్షోభం తర్వాత నుంచి విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. పట్టణాలను స్మార్ట్ సిటీలను మార్చేందుకు విమానాశ్రయాలు, హైవేలు ఇతర కమ్యూనికేషన్‌ల నెట్‌వర్క్ తో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు. తొలి ఎన్డీఏ ప్రభుత్వంలో జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ ద్వారా ప్రపంచ మార్పులకు అనుగుణంగా స్మార్ట్ సిటీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

జూన్ 2015లో స్మార్ట్ సిటీ మిషన్ ప్రకటించింది. ఈ మిషన్ కింద ఐదేళ్లలో వంద నగరాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

# మహిళలకు ఉచిత స్మార్ట్ కార్డులు...

హైదరాబాద్, మహాలక్ష్మి పేరుతో తెలంగాణలో మహిళలకు అందిస్తున్న ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. అందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ ఆలోచన చేస్తోంది. ఉచిత ప్రయాణం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. త్వరలోనే లబ్ధిదారులకు ఈ కార్డులను అందుబాటులోకి తీసుకొస్తారు. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకం కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్‌గా మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇకపై అన్ని బస్‌పాస్‌లు కూడా స్మార్ట్‌గా మార్చేయనున్నారు.ఉచిత ప్రయాణలబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇవ్వడంతోపాటు చిల్లర సమ్యలను అధిగమించేందుకు డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని బండ్లగూడ డిపోలోని కొన్ని బస్సుల్లో ఈ విధానం విజయవంతంగా అమలు అవుతుంది. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారు అధికారులుడిజిటల్ పేమెంట్ కోసం ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్ పేరుతో ఐటిమ్స్‌ను ప్రవేశ పెట్టింది. బండ్లగూడలోని బస్సులతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో దీన్ని మూడు నెలలుగా అమలు చేస్తున్నారు. అక్కడ ప్రయోగం విజయవంతం కావడంతోపాటు వేరే సమస్యలు రాకపోవడం, చిల్లర బాధలు కూడా తీరడంతో తెలంగాణ వ్యాప్తంగా దీన్ని ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ప్రవేశ పెట్టాలని ఆలోచనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 10.97 కోట్ల రూపాయలతో 13వేల ఐటిమ్స్‌ను కొనుగోలు చేసింది. దీని ప్రకారం ప్రయాణికుడి వద్ద నగదు లేకపోయినా కార్డు, ఫోన్‌పే, గూగుల్ పే లాంటి పేమెంట్స్ యాప్స్ ఉంటే చాలు. వాటి ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ తీసుకునే వెసులుబాటు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో రానుంది.వివిధ రాష్ట్రాల్లో అమలు అవుతున్న ఐటిమ్స్ పనితీరు అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలను తెలంగాణ ఆర్టీ అధికారులు పరిశీలించారు. బిహార్, ముంబై లాంటి ప్రాంతాల్లో విజయవంతంగా ఈ వ్యవస్థ అమలు అవుతుందని తేల్చారు. ఇక్కడ కూడా అమలు చేసే ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని బస్సుల్లో అమలు చేశారు. అక్కడ కూడా విజయవంతం కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జులై ఆఖరిలో లేదా ఆగస్టు మొదటి వారంలో ఈ డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రారంభంకానుంది. మొదటిసారిగా పదివేల బస్సుల్లో ఈ ఐటిమ్స్ వ్యవస్థను అమలు చేయనున్నారు. అదే టైంలో మహిళలకు మహాలక్ష్మి కార్డులు కూడా ఇవ్వనున్నారు.

# వరద నీటి ద్వారా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు

## సిరిసిల్లలోని పలు కాలనీల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలన..

రాజన్న సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణంలోని పలు ముంపు ప్రాంతాల్లో వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సిరిసిల్ల లోని శ్రీ నగర్ కాలనీ, శాంతి నగర్, పద్మనగర్లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తో కలిసి ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు. పద్మనగర్ ఈటీపీ నుంచి శ్రీనగర్ కాలనీ, శాంతి నగర్ ప్రాంతాల మీదుగా మానేరులో వరద నీరు కలిసి స్థలాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలతో వచ్చే వరద ముంపుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించారు. నాళాల్లో ఎలాంటి చెత్త లేకుండా చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీఈఈ ప్రసాద్, ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేష్, టీపీ ఎస్ లు వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మామతో... కూతురు మొగుడితో

## మహిళకు ఎంత కష్టమో..

పాట్నా, కట్టుకున్న భర్త సొంత చెల్లితో పరారయ్యాడు. పుట్టింటికి వచ్చి తల్లికి తన కష్టం చెప్పుకుని కన్నీరు పెట్టుకుంటే.. అత్తింటి వారి నిర్వాకాన్ని కడిగిపారేస్తానంటూ విసురుగా వెళ్లిన ఆమె తల్లి ఎన్నాళ్లైనా తిరిగి రాలేదు. తల్లి, చెల్లి, భర్త.. ఈ ముగ్గురూ ఏమైపోయారో తెలియక కంగారు పడుతున్న ఆ ఇల్లాలికి ఊహించని ట్విస్టులు ఒకటి తర్వాత ఒకటిగా అందాయి. ఎక్కడికి వెళ్లాలో, ఏం చేయాలో తెలియక చివరకు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంతో ఈ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. విచారణలో పోలీసులకు తెలిసిన నిజం మరో బిగ్ బ్రేకింగ్ అయ్యింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లోని సక్ర థానా ప్రాంతంలో ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.బీహార్‌లోని ముజఫర్‌పూర్ ఫరీద్‌పూర్ గ్రామానికి చెందిన సుధా కుమారి అనే మహిళకు బోచాహన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరాజీ భగత్ కుమారుడు ఛోటూ అనే యువకుడితో 2021లో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఓ కూతురు ఉంది. వివాహానంతరం వీరి కాపురం కొంతకాలంపాటు సజావుగానే సాగింది. గత కొన్ని నెలలుగా హఠాత్తుగా భర్త ఛోటూ సుధా కుమారితో సోదరితో ఫోన్‌లో మాట్లాడటం ప్రారంభించాడు. కానీ అలా ఫోన్లలో మాట్లాడుకుంటూ వీరిరువురు ప్రేమలో పడ్డారు. గమనించిన సుధ క్యాజువల్‌గా తీసుకుంది. వీరి సంబంధం ఇంత దూరం వెళుతుందని ఆమె ఊహించలేదు. కానీ ఓ రోజూ భర్త ఛోటు, సోదరి ఉన్నట్టుండి కనబడకుండా పోయారు.ఆ తర్వాత ఆరా తీయగా.. భర్త ఛోటూ జూన్ 2వ తేదీన తన సోదరిని వివాహం చేసుకుని, ఇద్దరూ కలిసి పారిపోయాడని తెలిసి అవాక్కైంది. దీంతో పుట్టింటికి వెళ్లి తల్లి తల్లి ఫూల్ కుమారికి విషయం చెప్పింది. సంగతేంటో తెలుసుకోవడానికి సుధ తల్లి ఫూల్ కుమారి.. ఆమె అత్తవారింటికి వెళ్లి అసలు సంగతేంటో తేల్చుకుని వస్తానని చెప్పి వెళ్లింది. ఇక్కడే కథలో మరో ట్వి?స్ట్ చోటు చేసుకుంది. అలా వెళ్లిన తల్లి ఎన్ని రోజులైనా తిరిగి రాకపోవడంతో సుధ ఆందోళన చెందింది. తల్లి కోసం వెదుక్కుంటూ మెట్టింటికి వెళ్లగా అక్కడ స్థానికులు చెప్పింది విని ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఎందుకంటే.. సుధ తల్లి తన మామ బిరజి భగత్‌తో కలిసి గ్రామం విడిచి పారిపోయిందని తెలిసింది. వీరిద్దరు కూడా ఢిల్లీలో నివసిస్తున్నట్లు ఎలాగో తెలుసుకుంది. దీంతో ఏం చేయాలో పాలుపోక పోలీసులను ఆశ్రయించింది. తన తల్లి, కట్టుకున్న భర్త ఇద్దరికీ ఫోన్లు చేస్తుంటే ఎవరూ స్పందించడం లేదని.. తన గతేంకానంటూ రోధించింది. తన ఏడాది వయసున్న కూతురితో కలిసి ఇంటింటికి తిరుగుతున్నానని, దయచేసి తనకు సాయం చేయాలని పోలీసులను అభ్యర్థించింది.

# తొలి రౌండ్‌లోనే నిష్క్రమణ.. నగాల్ ఆశలన్నీ డబుల్స్‌పైనే

భారత స్టార్ సుమిత్ నగాల్‌కు వింబుల్డన్‌టోర్నీలో షాక్ తగిలింది. తొలిసారి ఈ మెగాటోర్నీ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన భారత కెరటం అనూహ్యంగా రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు.

సెర్బియాకు చెందిన మియోమిర్ కెక్మనోవిక్ ధాటికి నగాల్ చేతులెత్తేశాడు. హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో 2-6, 6-3, 3-6, 4-6తో పరాజయం చెందాడు.

ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించిన నగాల్ వింబుల్డన్‌లో బోణీ కొట్టలేకపోయాడు. తొలి సెట్ కోల్పోయినా పట్టుదలగా ఆడిన భారత ఆటగాడు రెండో సెట్ గెలిచాడు. ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో గట్టిగానే ప్రయత్నించాడు. కానీ, మియోమిర్ ఏ మాత్రం చాన్స్ ఇవ్వలేదు. ఆఖరి రెండు సెట్లను గెలుపొంది రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.

డబుల్స్‌లో ఆశలు

పురుషుల సింగిల్స్‌లో ఈమధ్యే అత్యుత్తమ ర్యాంక్(71) సాధించిన



నగాల్ తన ఫేవరెట్ కాని గ్రాస్ కోర్టులో ప్రభావం చూపలేక మ్యాచ్ చేజార్చుకున్నాడు. సింగిల్స్‌లో ఓడిన అతడు డబుల్స్‌లో పతకంపై ఆశలు రేపుతున్నాడు. సెర్బియాకు చెందిన దసున్ లజోవిక్ %-% నగాల్ జోడీ తొలి పోరులో పెడ్రో మార్టినెజ్, జౌమె మునార్ జంటతో తలపడనుంది.

# టీ20 వరల్డ్ కప్-2026 ఫార్మాట్‌ను ప్రకటించిన ఐసీసీ..!

జూన్‌లో వెస్టిండ్, అమెరికా వేదికగా ఐసీసీ 20 ప్రంపచకప్-2024 అట్టహాసంగా ముగిసింది. మెగా టోర్నీలో తొలిసారిగా 20 జట్లు పాల్గొన్నాయి. రోహిత్ శర్మ, మార్క్రామ్ నేతృత్వంలోని భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఫైనల్‌కు చేరాయి. బార్బడోస్ వేదికగా చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఫైనల్‌లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత రెండోసారి వరల్డ్ కప్‌ను గెలించింది. తాజాగా ఐసీసీ 2026 వరల్డ్ కప్ షెడ్యూల్‌ను ఫార్మాట్‌ను ప్రకటించింది. ఈ ఐసీసీ పొట్టి ప్రంపచకప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆదిథ్యమివ్వనున్నాయి. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ తరహాలోనే టోర్నీ జరుగనున్నది. 2024 తరహాలోనే 2026లో వరల్డ్ కప్‌లోనూ 20 జట్లతో టోర్నీ జరుగుతుందని ఐసీసీ పేర్కొంది. వచ్చే వరల్డ్ కప్‌కు మొత్తం 12 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. ఆతిథ్య హోదాలో రెండు, గత టోర్నీలో ప్రదర్శన ఆధారంగా ఏడు జట్లకు అర్హత లభించనున్నది. ఐసీసీ ప్రస్తుత ర్యాంకుల ఆధారంగా మరో మూడుజట్లు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య జట్ల హోదాలో భారత్, శ్రీలంక అర్హత సాధించాయి. మెరుగైన ర్యాంకుతో న్యూజిలాండ్,




ఐర్లాండ్, పాకిస్థాన్ టోర్నీలో ఆడబోతున్నాయి. ఇక మరో ఎనిమిది జట్లకు క్వాలిఫైయింగ్ టోర్నీ నిర్వహించనున్నారు. ఇక ప్రస్తుత టోర్నీలో మాదిరిగా 20 జట్లు నాలుగు గ్రూపులుగా విభజిస్తారు. ఆ తర్వాత గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ 8కు చేరుతాయి. సూపర్ 8లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్‌లోకి ఎంట్రీ ఇస్తాయి. సెమీఫైనల్‌లో గెలుపొందిన జట్లు ఫైనల్‌లో ఆడుతాయని ఐసీసీ వివరించింది.

# సీనియర్స్ రిటైర్మెంట్.. నెక్ట్స్ టీ20 పగ్గాలు ఎవరికి?

13 ఏళ్ల తర్వాత టీమ్ ఇండియా వరల్డ్‌కప్‌ను ముద్దాడింది. బాల్‌తో కాదు.. టీవీల ముందు కూర్చున్న వారి గుండెలతో ఓ ఆట ఆడుకుందనే చెప్పాలి.

ఆఖరి బాల్ వరకు నరాలు తెగేంత ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో ఆఖరికి రోహిత్ సేన విక్టరీ సాధించింది. సగర్వంగా కప్పును పైకెత్తింది. నిజానికి ఈ మూమెంట్ కోసం టీమ్ ఇండియా మాత్రమే కాదు. మొత్తం ఇండియా అంతా ఎదురుచూసింది. ఈ ఉద్విగ్న క్షణాలను అలా గుండెలో నింపేసుకొని ఆనందించే లోపలే కొన్ని ప్రశ్నలు.. మరికొన్ని వార్తలు ఆనంద బాష్పాలను కాస్త.. కన్నీరుగా మార్చేసే పరిస్థితి వచ్చింది. ఇంతకీ అతి త్వరలో టీమ్ ఇండియాలో జరిగే మార్పులేంటి? ఈ మార్పులు ఎలాంటి ఎఫెక్ట్ చూపించబోతున్నాయి?

2024 వరల్డ్‌కప్.. ఎన్నో సంతోషాలకు కేరాఫ్.. ఓ టీమ్ స్పిరిట్‌కు బెస్ట్ ఎగ్జాంపుల్.. వీరి వల్ల మాత్రమే వరల్డ్ కప్ గెలిచాం అని చెప్పుకునే పరిస్థితి లేదు. విన్నింగ్ ఈక్వెషన్ నుంచి ఏ ఒక్కరిని తీసేసినా కప్పు మనకు వచ్చే సీనే లేదు. రోహిత్, కోహ్లీ, అక్షర్ పటేల్, బుమ్రా, అర్షదీప్, హార్దిక్, సూర్యా.. ఇలా ఎవరి పార్ట్ వాళ్లు సక్సెస్‌ఫుల్‌గా నిర్వర్తించారు. ఫైనల్ ఫైట్‌లో పంత్ ఔటైన తర్వాత అక్షర్‌ను బరిలోకి దించడమనేది రోహిత్ సూపర్ కెప్టెన్సీకి ఓ ఉదాహరణ.. ఇక కోహ్లీ కంబ్యాక్ అయితే మరో హైలేట్.. చివరి ఐదు ఓవర్లు ఇండియన్ బౌలింగ్ స్క్వాడ్ చేసిన మిరాకిల్.. చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది. ఇందులో ఎలాంటి డౌట్ లేదు.

ఇక హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్.. అతని గురించి ఎంత చెప్పుకున్నా అది తక్కువే.. అందుకోలేనంత ఎత్తులో ఆకాశంలో ఎగురుతున్న గాలిపటానికి. కనిపించని దారంలాంటి వాడు ద్రావిడ్. ప్లేయర్‌గా వరల్డ్ కప్ టీమ్‌లో భాగం కాలేకపోయినా కోచ్‌గా కప్పు సాధించి తన సత్తా చాటాడు. మిస్టర్ కూల్ అని పిలుచుకునే ద్రవిడ్ కూడా.. కప్పు గెలిచాక ఎంత ఎక్సైట్ అయ్యాడో చూస్తే.. ఈ కప్పు గెలవడానికి తాను పడ్డ కష్టం ఏంటో అర్థమవుతోంది. ఇవన్నీ హ్యాపీ నోట్స్.. అంతా బాగుంది.

కానీ ఇదే వరల్డ్‌కప్ కొన్ని మరిచిపోలేని.. ఇక తిరిగిరాని జ్ఞాపకాలను మిగిల్చి వెళ్తుంది. రానున్న సంవత్సరాల్లో ఎన్నో వరల్డ్ కప్‌లు వస్తాయి. టీమ్ ఇండియా అందులో అదరగొడుతుంది. కానీ ఇకపై ఆ టీమ్‌లో రోహిత్, కోహ్లీని ఇక చూడలేం.. ఈ జోడి చేసిన మిరాకిల్స్ ఇకపై చెప్పుకోవడమే తప్ప కళ్లారా చూడలేం. ఇకపై తెర వెనకుండి వ్యూహాలు రచించి వాటిని అమలు చేసే ద్రావిడ్ కూడా ఇక మనకు కానరాడు. ద్రావిడ్ కూడా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోనున్నాడు.. ఇదే ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్‌కు అస్సలు డైజెస్ట్ కానీ అంశం.

రోహిరాట్ లేని టీమ్ ఎలా ఉంటుంది? నిజంగా కొన్ని రోజుల పాటు ఈ వెలితిని ఎవ్వరూ తీర్చలేరు. అయితే రోహిత్.. లేదా విరాట్..




ఇద్దరిలో ఎవరూ క్రీజులో కుదురుకున్నా ప్రత్యర్థి టమ్స్‌కు వెన్నులో వణుకు పుట్టాల్సిందే.. విన్నింగ్ ప్రాబబిలిటీని మార్చేసే ప్లేయర్స్ వీరిద్దరు.. విపత్కర పరిస్థితుల్లో క్రీజులో పాతుకుపోయి పరుగుల వరద పారించేది ఎవరు? ఇక అంతా అయిపోయిందనుకున్న మ్యాచ్‌లను ఒంటి చెత్తో గెలిపించేది ఎవరు? మరి వారిద్దరు ఒకేసారి టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించడం అనేది టీమ్ ఇండియాకు పెద్దలోటు. కానీ ఈ వరల్డ్ కప్.. లెజెండ్స్‌కు పర్‌ఫెక్ట్ ఫెర్‌వెల్. ఈ లెజెండ్స్‌కు ఈ గెలుపు ఓ చిరస్మరణీయం. ఓ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్.. ద్రవిడ్ హెడ్ కోచ్‌గా తన బాధ్యతల నుంచి చాలా హ్యాపీగా తప్పుకుంటున్నాడు. కోహ్లీ, రోహిత్ కూడా చాలా ఆనందంగా రిటైర్మెంట్ ఇచ్చేశారు.

మరి నెక్ట్స్ టీ20 పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఆ కెప్టెన్సీ స్కిల్స్ ఉన్నవారు ప్రస్తుతం టీమ్‌లో ఎవరున్నారనే దానిపై ప్రస్తుతం బీసీసీఐ ఫోకస్ చేసింది. వీటన్నింటికంటే అసలు టీమిండియా హెడ్ కోచ్ పదవికి ఎవరికి దక్కుతుందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ బాధ్యతలు చేపట్టేది గౌతమ్ గంభీరే అంటూ తీవ్రంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన బీసీసీఐ ఇంటర్వ్యూకు కూడా హాజరయ్యారు. అయితే ఐదు కండిషన్స్ పెట్టినట్టు కూడా ప్రచారం జరిగింది. అయితే బీసీసీఐ ప్రెసిడెంట్ జైషా మాత్రం ఇద్దరి పేర్లు షార్ట్ లిస్ట్ అయినట్టు తెలిపారు. కాబట్టి.. గంభీర్‌తో పాటు మరొకరు కాంపిటిషన్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. మరి అతను ఎవరు? ఫైనల్‌గా పగ్గాలు పట్టుకోబోయేది ఎవరు? అనేది తేలాల్సి ఉంది.

చివర్లో మీకో గుడ్ న్యూస్ చెప్పాలి.. అదేంటంటే రోహిరాట్ కేవలం టీ20లకు మాత్రమే రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇకముందు జరిగే చాంపియన్స్ ట్రోఫి, వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్స్‌లో వారిద్దరు ఆడుతారని ఇప్పటికే జైషా హింట్ ఇచ్చేశారు. ఈ లెక్కన చూసుకుంటే ఇక ముందు జరిగే టెస్ట్, వన్డే సిరీస్‌లో వారిని కళ్లారా చూడవచ్చు. దీన్ని బట్టి చూస్తే వాళ్లు మొత్తం క్రికెట్‌కు గుడ్ బై చెప్పేందుకు మరో ఏడాది వరకు టైమ్ ఉంది. సో అప్పటి వరకు వారి ఆటను ఆస్వాదించవచ్చు.. ఇందులో ఎలాంటి డౌట్ లేదు.

# క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్..
# స్వదేశానికి టీమ్‌ఇండియా జట్టు

క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించింది. టీ20 ప్రపంకప్ గెలిచిన భారత జట్టు బెరిల్ హరికేన్ తుఫాను కారణంగా బార్బడోస్ లోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

అయితే, వారంతా స్వదేశానికి వచ్చేందుకు లైన్ క్లియర్ అయ్యింది. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో భారత జట్టు బార్బడోస్ నుంచి స్వదేశానికి బయల్దేరేందుకు సిద్ధమైంది.

తాజాగా అందుతున్న సమాచారం మేరకు.. టీమ్ ఇండియా జట్టు ఇవాళ సాయంత్రం 6 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) బార్బడోస్‌లో బయల్దేరనుంది. బుధవారం సాయంత్రం 7:45 గంటలకు ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ ప్రతినిధి బృందం, స్పోర్ట్స్ జర్నలిస్టులు అంతా కలిపి 70 మంది వరకు ఉన్నట్లు అంచనా. వీరందరూ కలిసి చార్టెడ్ విమానంలో స్వదేశానికి తిరిగి రానున్నారు.

కాగా, వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

దీంతో 17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన.. ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా




నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది. దీంతో యావత్ భారతావని సంబురాల్లో మునిగి తేలుతోంది. ఇక సొంతగడ్డపై భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు యావత్ దేశం సిద్ధంగా ఉంది.

చిగురుటాకులా వణుకుతున్న బార్బడోస్..

బెరిల్ తుఫాన్‌తో బార్బడోస్ తీర ప్రాంతం చిగురుటాకులా వణుకుతున్నది. సముద్రతీర ప్రాంతం కావడంతో పాటు బలమైన గాలులకు తోడు భారీ వర్షంతో బార్బడోస్ నగరం తడిసి ముద్దయ్యింది. టైప్-4 తుఫాన్‌గా భావిస్తున్న బెరిల్ గంటకు దాదాపు 209 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో నగరం మొత్తం అధికారులు కర్ఫ్యూ విధించారు. భీకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో బయటికి ఎవరూ రావద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీనికి తోడు స్థానిక విమానాశ్రయం తుఫాన్‌తో జలమయమైంది. విమానాలు ప్రయాణం చేసేందుకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు.

# తుఫాన్‌లో టీమ్‌ఇండియా.. చుట్టుముట్టిన ఇబ్బందులు

## బార్బడోస్‌లో చిక్కుకున్న భారత క్రికెట్ జట్టు
## వర్షం, ఈదురుగాలులతో ప్రయాణానికి ఇబ్బంది
## హోటల్‌కే పరిమితమైన ప్లేయర్లు

బ్రిడ్జ్‌టౌన్(బార్బడోస్): భారత క్రికెట్ జట్టు బార్బడోస్ తుఫాన్‌లో చిక్కుకుంది. భారతీయుల సుదీర్ఘ కలను సాకారం చేసి స్వదేశంలో సగర్వంగా అడుగుపెడుదామనుకున్న టీమ్‌ఇండియాకు ఇబ్బందులు చుట్టుముట్టాయి. బెరిల్ తుఫాన్‌తో బార్బడోస్ తీర ప్రాంతం చిగురుటాకులా వణుకుతున్నది. సముద్రతీర ప్రాంతం కావడంతో పాటు బలమైన గాలులకు తోడు భారీ వర్షంతో బార్బడోస్ నగరం తడిసి ముద్దయ్యింది.

టైప్-4 తుఫాన్‌గా భావిస్తున్న బెరిల్ గంటకు దాదాపు 209 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో నగరం మొత్తం అధికారులు కర్ఫ్యూ విధించారు. భీకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో బయటికి ఎవరూ రావద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీనికి తోడు స్థానిక విమానాశ్రయం తుఫాన్‌తో జలమయమైంది. విమానాలు ప్రయాణం చేసేందుకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు.

ఈ కారణంగా ప్రస్తుతం హిల్టన్ హోటల్‌లో బస చేస్తున్న భారత క్రికెటర్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ అధికారులు హోటల్ గదులకు పరిమితమయ్యారు. సోమవారం తుఫాన్ తీరం చేరే అవకాశమున్న నేపథ్యంలో మంగళవారం తుఫాన్ ప్రభావం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలిసింది.

భారీ తుఫాన్ కారణంగా హోటల్ సిబ్బంది లేకపోవడంతో క్రికెటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కరెంట్ కూడా తీసేసినట్లు



వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతమే అక్కడే ఉన్న బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్‌లో స్పందిస్తూ 'బార్బడోస్‌లో చిక్కుకుపోయాం. తుఫాన్ సద్దుమణిగిన తర్వాత స్వదేశంలో ప్లేయర్ల సన్మానం గురించి ఆలోచిస్తాం' అని అన్నాడు.

70 మందితో చార్టెడ్ విమానంలో!

వాస్తవానికి ఆదివారమే న్యూయార్క్‌కు బయల్దేరాల్సి ఉన్నా..తుఫాన్ కారణంగా బార్బడోస్‌లోనే ఉండిపోయారు. ఉదయం సమయాన దక్షిణాఫ్రికా టీమ్..బార్బడోస్ నుంచి తిరుగు ప్రయాణమైంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం టీమ్‌ఇండియా క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ ప్రతినిధి బృందం, స్పోర్ట్స్ జర్నలిస్టులు అంతా కలిపి 70 మంది వరకు ఉన్నట్లు అంచనా. వీరందరూ కలిసి చార్టెడ్ విమానంలో స్వదేశానికి వెళ్లేందుకు బోర్డు ప్రయత్నాలు చేస్తున్నది. ఎయిర్‌పోర్ట్ నుంచి క్లియరెన్స్ రాగానే ప్రయాణమయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. మొత్తంగా భారత క్రికెట్ జట్టు..క్షేమంగా చేరుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# విరాట్ కోహ్లీకి కీలక బాధ్యతలు.. అది సాధ్యమయ్యేనా?

సుమారు 11 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత జట్టు ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంది. 2013లో చాంఫియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్.. 2024లో టీ20 వరల్డ్‌కప్‌ని (%ు20 ఔశీతీశ్రీ‌స జబజూ% 2024) సొంతం చేసుకుంది. ఇదే ఊపులో.. ఛాంపియన్స్ ట్రోఫీ-2025తో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్స్‌ని కూడా కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఈ తరుణంలోనే.. భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి రాహుల్ ద్రవిడ్ కీలక బాధ్యతలు అప్పగించాడు.

కోహ్లీ.. ఆ ఒక్క పని చేసి పెట్టు

కోచ్‌గా ఆఖరి రోజు కూడా ద్రవిడ్ తన విధులను నిర్వర్తిస్తూ.. కోహ్లీని ఓ కోరిక కోరాడు. టెస్టుల్లోనూ భారత జట్టుని ఛాంపియన్‌గా నిలబెట్టాలని చెప్పాడు. "వైట్ బాల్‌తో మనం మూడూ సాధించాం. ఇక మిగిలింది ఎరుపు ఒక్కటే. అది కూడా సాధించండి" అని డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీతో ద్రవిడ్ చెప్పాడు. అంటే.. టీ20, వన్డే వరల్డ్‌కప్స్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గామని.. మిగిలింది టెస్టు ఛాంపియన్‌షిప్ (%ఔశీతీశ్రీ‌స ుఎవర్ జష్ట్రువఎజూఱశీఅంష్ట్రఱజూ%) మాత్రమేనని.. దాన్ని కూడా సొంతం చేసుకోవాలని ఆయన వివరించాడు. ఆ మూడు టైటిల్స్ గెలిచినప్పుడు..




భారత జట్టులో కోహ్లీ ఉన్నాడు.

ప్రస్తుతం మూడో టెస్టు ఛాంపియన్‌షిప్ (2023-25) ఎడిషన్ కొనసాగుతోంది. గత రెండు ఎడిషన్స్‌లో భారత జట్టు ఫైనల్స్ దాకా వెళ్లింది కానీ, టైటిల్ మాత్రం సాధించలేదు. రెండు ఫైనల్స్‌లోనూ పరాజయాలు చవిచూసింది. కానీ.. మూడోసారి మాత్రం అలా రిపీట్ అవ్వకుండా, ఎట్టి పరిస్థితుల్లోనైనా టైటిల్ కొట్టాలని భారత్ భావిస్తోంది. ఈ జట్టులో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు కోహ్లీ కూడా ఉన్నాడు. ఈ విషయాన్ని ఇప్పటికే బీసీసీఐ కార్యదర్శి జైషా ప్రకటించాడు. ఈ నేపథ్యంలోనే.. భారత్‌ని టెస్టు ఛాంపియన్‌గా నిలబెట్టే బాధ్యతను కోహ్లీకి అప్పగించాడు రాహుల్ ద్రవిడ్.

బీసీసీఐ ప్రత్యేక విమానం

టీ20 వరల్డ్‌కప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టు.. ఇంకా బార్బడోస్‌లోనే ఉంది. నిజానికి.. వీళ్లు ఎప్పుడో స్వదేశానికి తిరిగి రావాల్సింది కానీ.. బెరిల్ హరికేన్ కారణంగా అక్కడే చిక్కుకుపోవాల్సి వచ్చింది. అక్కడ విమాన సేవల నిలిపివేయడంతో పాటు కర్ఫ్యూ విధించడంతో.. ఆటగాళ్లందరూ తమతమ హోటల్ గదుల్లోనే ఉండిపోయారు. ఇప్పుడు అక్కడ పరిస్థితులు కాస్త సద్దుమణగడంతో.. బీసీసీఐ ఓ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసింది. అక్కడ వాళ్లు బుధవారం తెల్లవారుజామున 3:30 గంటలకు బయలుదేరి, రాత్రి 7:45కి ఢిల్లీకి చేరుకోనున్నారు.

# కుటుంబసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న స్మృతి మందాన.

భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు, స్టార్ బ్యాటర్ స్మృతి మందాన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు వెళ్లిన స్మృతి మందాన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

అంతకుముందు స్మృతి మందానకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మందాన కుటుంబసభ్యులు కషాయ శాలువాలు కప్పుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు.

కాగా, ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో స్మృతి భారత్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్మృతి మందాన 149 పరుగులు చేసింది. దాంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 603 పరుగులు భారీ స్కోర్ సాధించింది.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**